# పతాకం న్యూస్
APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY // తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 9 | విశాఖపట్నం | 15-10-2026 గురువారం | చీఫ్ ఎడిటర్ : ఎల్. కృష్ణరావు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 02 | Issue : 9 | VISAKHAPATNAM | 15-10-2026 THURSDAY | CHIEF EDITOR: L.KRISHNA RAO | Pages:8 | Rate: Rs.5/-



SBI
PATHAKAM NEWS
SCAN & PAY
UPI ID: 44576280686@sbi
BHIM | UPI
yono SBI | BHIM SBI Pay
G Pay | Paytm | Pay


Visakhapatnam, Srikakulam, Allurisitarama, Rajamahendravaram, Vijayawada, Tirupati, Anathapuram

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల

- ఈ నెల 28న మున్సిపల్ ఎన్నికలు
- ఈ నెల 30న మున్సిపల్ ఫలితాలు
- నవంబర్ 3న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
- నవంబర్ 26న తొలి దశ పోలింగ్
- డిసెంబర్ 2న మూడో దశ ఎన్నికలు
- అమల్లోకి ఎన్నికల కోడ్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పుణేతా



**అనకాపల్లి జిల్లా, పతాకం న్యూస్:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా షెడ్యూల్ విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు ప్రకటించారు. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలకు ఈ నెల 28న పోలింగ్ నిర్వహించనున్నారు. 30న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. నామినేషన్ల దాఖలుకు ఈ నెల 18 వరకు గడువు ఇచ్చారు. 19న నామినేషన్లను పరిశీలించనున్నారు. ఉపసంహారణకు ఈ నెల 21వరకు గడువు ఉంది. నవంబరు 3న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి ఈ నెల 19న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల దాఖలుకు తుదిగడువు ఈ నెల 23. ఉపసంహారణకు ఈ నెల 27వరకు గడువు ఉంది. నవంబరు 5న ఫలితాలు వెల్లడించనున్నారు. పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. నవంబర్ 26న మొదటి విడత, 29న రెండో విడత, డిసెంబర్ 2న మూడో విడత జరగనున్నాయి. ఎన్నికలు జరిగిన రోజునే ఓట్ల లెక్కింపు ఉంటుంది.



## విజయనగరం జడ్పీ రేసులో బొత్స అనూష?

2లో



# వ్యవసాయం కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న రైతులు

- పొలాలకు వెళ్లాలనా.. ఇళ్లకు రావాలన్నా తాండవ నదినే దాటాల్సిందే
- ఇది పాయకరావుపేట మండలం మాసాహెబ్‌పేట రైతుల దయనీయ పరిస్థితి
- తాండవ నదిపై శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్..

**పాయకరావుపేట, పతాకం న్యూస్:** నెత్తిన బరువైన తమలపాకుల బుట్టలు, నడుము లోతు నీళ్లు, ఉధృతంగా ప్రవహిస్తున్న నది, చేతికి ఆసరాగా ఒక చిన్న తాడు. ఏమాత్రం పట్టు తప్పినా, కాలు జారినా ప్రాణాలు జలసమాధి కావాల్సిందే. ఈ భయానక దృశ్యాలు చూస్తే ఇదంతా పాడేరు మన్యం లేదా ఏదో మారుమూల ఏజెన్సీ ప్రాంతం అనుకుంటే పొరపాటే. మైదాన ప్రాంతమైన పాయకరావుపేట మండలంలో మన రైతులు పడుతున్న దయనీయ పరిస్థితి ఇది. ప్రతిరోజూ వ్యవసాయం కోసం వీరు తాండవ నదిలో ఈ సాహస యాత్ర చేయాల్సిందే. పాయకరావుపేట మండలం మాసాహెబ్‌పేట గ్రామంలో రైతుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. గ్రామానికి ఆనుకుని తాండవ నది ప్రవహిస్తోంది. ఈ నదికి అవతలి వైపున ఉన్న కేశవరం వైపు మాసాహెబ్‌పేట రైతులకు సాగు భూములు ఉన్నాయి. ప్రధానంగా వీరంతా ఈ భూముల్లో తమలపాకు తోటలను సాగు చేస్తుంటారు. ప్రతిరోజూ ఉదయం పొలాలకు వెళ్లాలన్నా, సాయంత్రం పనులు ముగించుకుని తిరిగి ఇళ్లకు చేరుకోవాలన్నా ఈ నదినే దాటాలి. వంతెన లేకపోవడంతో నదిని దాటేందుకు వీరు పడుతున్న పాట్లు వర్ణనాతీతం. గతంలో రైతులు నదిని దాటేందుకు కొన్ని తాత్కాలిక ఏర్పాట్లు చేసుకున్నారు. సిమెంటు స్తంభాలను నదిలో అడ్డుగా వేసుకుని, ఒక వంతెనలా మార్చుకున్నారు. వాటి మీదుగా జాగ్రత్తగా రాకపోకలు సాగించేవారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాండవ నదికి వరద పోటెత్తింది. ఉధృతంగా వచ్చిన వరద ప్రవాహానికి ఆ సిమెంటు స్తంభాలు పూర్తిగా కొట్టుకుపోయాయి. దీంతో రైతుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రత్యామ్నాయ మార్గం ఏదీ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తమలపాకు (తరువాయి 2వ పేజీలో)



2లో

జైలు నుంచి విడుదలైన తర్వాత జగన్ ను కలిసిన ఎమ్మెల్యే విరూపాక్షి

మూడు సీట్ల దగ్గర టీడీపీ పట్టు, ఆరు సీట్ల కోసం జనసేన పంతం..

## కూటమిలో కొలిక్కిరాని సీట్ల పంచాయితీ



2లో



6లో

దృష్టి లోపం సమస్య.. జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు..

# అనకాపల్లి జడ్పీ పీఠం బీసీ మహిళకు రిజర్వుతో..

# వేడెక్కిన రాజకీయాలు




**అనకాపల్లి జిల్లా, పతాకం న్యూస్:** అనకాపల్లి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తంగా మారుతున్నాయి. జిల్లా పరిషత్ చైర్మన్ పీఠానికి మహిళా రిజర్వేషన్ ఖరారు కావడంతో అనకాపల్లి జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. ఎంతో కాలంగా పదోపే ఆశలు పెట్టుకున్న పలువురు నాయకులు రాజకీయ లెక్కలు మారిపోగా ఇప్పుడు తన కుటుంబాల్లోని మహిళలకు అవకాశం కల్పించింది కొందరు నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం ముమ్మరంగా సాగుతూ ఉంది. మరోవైపు రాజకీయ అనుభవం ప్రజల్లో గుర్తింపు పార్టీ పట్ల నిబద్ధత కలిగిన మహిళ నాయకురాలు అవకాశం ఇవ్వాలని అభిప్రాయాలు కూడా పార్టీలో వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే నలుగురు నేతలు జిల్లా పరిషత్ చైర్మన్ రేస్ లో మేము ఉన్నామని. అధిష్టానం దగ్గర దరఖాస్తు పెట్టుకున్నట్టు సమాచారం. మొదటి వరుసలో లాలం భవాని భాస్కర్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.విజే కుమార్ సతీమణి సత్యవతి,, అనూహ్యంగా కొత్త పేరు మాజీ జడ్పిటిసి దేవరాపల్లి మండలం గాలి వరలక్ష్మి, మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం.. ప్రముఖంగా లాలం భాస్కర్ భవాని మరియు పివిజే కుమార్ సతీమణి సత్యవతిల మధ్య రసవత్తంగా నువ్వా నేనా అన్నట్టు గట్టి పోటీ ఉన్నట్టు సమాచారం. ఇప్పటికే అధినేత దగ్గర పావులు కలుపుతూ విజయవాడలో పాగా వేసినట్టు సమాచారం..

జిల్లా పరిషత్ చైర్మన్ రేసులో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ (లాలం భవాని భాస్కర్) ముందు వరుసలో ఉన్నట్టు సమాచారం వస్తుంది.. ఎలమంచిలి నియోజకవర్గశీ టిడిపి పెద్దదిక్కుగా ఉన్న లాలం భాస్కరరావు ఫ్యామిలీ 1985 సంవత్సరం నుండి రాజకీయాల్లో ఉంటూ టిడిపికి వెన్నుదున్నుగా ఉన్న లాలం ఫ్యామిలీ, లాలం కోడూరు గ్రామంలోని సర్పంచ్ గా, రాంబల్లి మండల ఎంపీపీగా, రెండుసార్లు జడ్పిటిసిగా పనిచేసిన అనుభవం, అలాగే జిల్లా పరిషత్ చైర్మన్‌గా లాలం భవాని సేవలందించారు. జిల్లా రాజకీయాల్లో మహిళ రిజర్వేషన్ రావడంతో మొదటి వరుసలో లాలం భవాని పేరు ప్రముఖంగా వినిపిస్తూ ఉన్నది.అధినేత పిలుపుమేరకు విజయవాడలో (తరువాయి 4వ పేజీలో)




పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

## అప్రమత్తత..

ప్రకృతి వైపరీత్యాలు జరుగుతూనే ఉంటాయి. కనీసం శతాబ్దానికి ఒకసారి కరోనా లాంటి మహమ్మారులు చుట్టుముడుతూనే ఉండవచ్చని వింటున్నాం. ప్రకృతి వైపరీత్యాలను ముందు ఊహించడం చాలా సందర్భాలలో వీలు కాదు. మానవ తప్పిదాలతో ప్రాణ ఆస్థినష్టాలు తరు చుగా చూస్తున్నాం. గతంలో విశాఖపట్నం సమీప వెంకటా పురం గ్రామంలో యల్జి పాలిమర్స్ పరిశ్రమ నుండివిడు దలైన సైరిన్ వాయు లీకేజీ కారణంగా 11 మంది మరణిం చగా, 1000కి పైగా ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలైనారు. ఈ మానవ నిర్లక్ష్యానికి 3 కిమీ పరిధిలోని ఐదు గ్రామాలు ప్రభావితం కాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోటి రూపాయల పరిహారంతో పాటు పునరావాసానికి 30 కోట్లు కేటాయించాల్సి వచ్చింది. ఇలాంటి సహజ, మానవ కారణ విపత్తులు జరిగినప్పుడు ఆస్థి ప్రాణనష్టాలను తగ్గించే ప్రయత్నాలు చేయడం, ఉపశమన చర్యలు తెలుసుకోవడం, క్షతగాత్రులను రక్షించి వైద్యసదుపాయాలు కల్పించడం, విపత్తుప్రమాద నిర్వహణలో సుశిక్షితులైన బలగాలు సత్వరమే స్పందించడం మాత్రమే మన అధీనంలో ఉంటుంది. 2011లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన 302 విపత్తుల్లో 80,000 మరణాలు, 206 మిలియన్ల ప్రజలు ప్రభావితం అయినా రు. ఈ విపత్తులు మిగిల్చిన నష్టం 2ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. సహజ (నాచురల్), మానవ కారణ (మ్యాన్ మేడ్) విపత్తులు జరిగినప్పుడు వెంటనే స్పందిస్తూ తీసుకోవలసిన చర్యలను, నష్ట నివారణ పద్దతులు, విపత్తు నిర్వహణ గూర్చి కనీస పరిజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యం తో ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి నేతృత్వంలో ప్రపంచ దేశాల్లో 13 అక్టోబర్న 'అంతర్జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు దినం' పాటించడం జరుగుతోంది. 1989 ఐరాస పిలుపు మేరకు విపత్తుల తీవ్రతను తగ్గించడం, నివారించ డం, స్పందించడం, ధైర్యాన్ని నూరిపోయడం, తిరిగి యథా స్థితికి తీసుకురావడం, ఎదుర్కొనే సంసిద్ధత కలిగి ఉండడంలాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని విపత్తు ప్రమాద నియంత్రణ మార్గాలను శోధించే వేదికగా అంతర్జాతీయ విపత్తు తగ్గింపుదినాన్ని తీసుకోవాలని సూచించారు. అంతర్జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు దినం 2026 నినాదంగా స్థిత ప్రజ్ఞత ఇంటి నుంచే ప్రారంభం కావాలి అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల్లో భూకంపాలు, వరదలు, తుఫానులు, సునా మీలు, సూక్ష్మమహమ్మారి కల్లోలాలు, జునోటిక్ వ్యాధులు, వడగాలులు, మంచు తు ఫానులు, ఇసుక తుఫానులు, అగ్ని పర్వత విస్ఫోటనాలు, అసాధారణ సముద్ర అలలు, నేల కోతలు, కరువులు, మంటలు, రేడియోధార్మిక వాయువుల వ్యాప్తి, హిమపాతాలు, కొండచరియలు విరిగి పడడం లాంటివి వస్తాయి. మానవ కారణ విపత్తుల్లో భోపాల్ వాయు దుర్ఘ టన లాంటివి, సముద్రజలాల్లో పెట్రోలియం లీకేజ్, చెర్నో బిల్ అణువిస్ఫోటనం, భూతాపంతో మంచుకొండలు కరగటం లాంటివి వస్తాయి. వైపరీత్యాల తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు ప్రాణనష్టం వేలల్లో, గాయపడిన వారు లక్షల్లో, ఆస్థి నష్టం కోట్లల్లో ఉంటుంది. విపత్తు నిర్వహణలో ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధానమైంది. క్షతగాత్రులకు సత్వర వైద్య సదుపాయాల కల్పన, నిరాశ్రయులకు తాత్కాలిక శిబిరాల ఏర్పాటు, జంతువుల పరిరక్షణ, ఆస్థులను కాపాడుతూ నష్టాన్ని తగ్గించడం, అత్యవసర సరుకుల రవాణా వ్యవస్థలను నెలకొల్పడం లాంటి చర్యలను తీసుకోవాలి. విశ్వమహమ్మారులైన సూక్ష్మజీవుల విజృంభన, వాతావరణ ప్రతికూలతలు, ప్రకృతి వైపరీత్యాలు, జరిగినప్పుడు సత్వర పౌర స్పందనతో అపార ప్రాణఆస్థి నష్టాన్ని తగ్గించవచ్చు. అగ్ని ప్రమాదాలు, తుఫాన్లు, సునామీల, భూకంపాలు లాంటివిపత్తులు జరిగినప్పుడు మానవ, జంతు ప్రాణనష్టం, ఆస్థిధ్వంసం, ప్రకృతి వినాశనం పెద్ద ఎత్తున స్వల్ప వ్యవధిలోనే జరిగిపోతుంది. ఇండియాకు ఒక " ప్రత్యేకమైన జాతీయ విపత్తు నియంత్రణ ప్రణాళిక ఉండాలని, దానిని 2016లో రూపొందించిన ఘనత ప్రస్తుత కేంద్ర ప్రభుత్వానికేదక్కింది. దీనిలోభాగంగా ప్రత్యేకమైన జాతీయ విపత్తు స్పందనదళం సహాయం తీసుకోవడం జరుగుతోంది. విపత్తు ప్రమాద అవగాహన, విపత్తుప్రమాద నిర్వహణ, పర్యవేక్షణ యంత్రాంగం, విపత్తు నష్టాన్ని తగ్గించ డానికి పెట్టుబడులు, విపత్తును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంటూ . ముందస్తు హెచ్చరికలు చేయడం అనేనాలుగు సూత్రాల మీద భారత విపత్తు నిర్వహణ ప్రణాళికను అభివృద్ధి చేశారు. ప్రకృతి వైపరీత్యాలు జరగకూడదని, జరిగినా ముందస్తు హెచ్చరి కలతో జరగబోయే ఆ పారనష్టాన్ని తగ్గించగల విపత్తు నిర్వహణ యంత్రాంగంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి.

## దల్లాపల్లిలో టూరిజం కాటేజీల నిర్మాణానికి భూమి పూజ



**పాడేరు, పతాకం న్యూస్:** మండలంలోని దల్లాపల్లి గ్రామంలో టూరిజం కాటేజీలు నిర్మిస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ తెలిపారు. మండలంలోని సలుగు పంచాయతీ దల్లాపల్లి గ్రామంలో టూరిజం కాటేజీల నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎత్తైన సుందర ప్రదేశంగా, పర్యాటక ప్రాంతంగా గుర్తింపు పొందిన దల్లాపల్లిలో టూరిజం, స్వయం సహాయ సంఘాల సంయుక్త నిర్వహణలో కాటేజీల నిర్మాణం జరుగుతుందన్నారు. పర్యావరణ హితంగా ఇక్కడ పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపడతారన్నారు. దల్లాపల్లిలో పర్యాటకాభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని, ఈ ప్రాంతం పర్యాటకంగా మరింత ప్రాచుర్యం పొందుతుందని జేసీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటకాధికారి పి.చలపతిరావు, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో తేజ్‌రతన్, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ ప్రమేయం లేకుండా రిజర్వేషన్లు.. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం: మంత్రి నారాయణ



**నెల్లూరు, పతాకం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలపై వైసీపీ నేతలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. బుధవారం నెల్లూరు జిల్లాలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వార్డుల విభజన, రిజర్వేషన్ ప్రక్రియ చట్టప్రకారం చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని అన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా అధికారులు పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేశారని స్పష్టం చేశారు. బీసీ కోటాలో మేయర్‌గా పోటీ చేయాలని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ భావించారని.. అలా అని తాము బీసీ రిజర్వేషన్ చేయలేదని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు.. రోస్టర్ ప్రకారం మేయర్ స్థానం రిజర్వేషన్ ఓసీ జనరల్ అయిందని.. రూప్ కుమార్ డివిజన్ సైతం బీసీ మహిళ రిజర్వేషన్ అయిందని మంత్రి నారాయణ వెల్లడించారు. తన నియోజకవర్గంలో చాలా డివిజన్ల రిజర్వేషన్‌లు మారిపోయాయని చెప్పుకొచ్చారు. మంత్రిగా తాను అనుకుంటే మార్పులు చేసి ఉండవచ్చుని.. కానీ తాము ఆ పని చేయలేదని అన్నారు. నిబంధనల ప్రకారం ముందుకెళ్లమని కలెక్టర్‌కు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ నేతలు ఉనికి కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతాయని స్పష్టం చేశారు. ప్రజలంతా స్వచ్ఛందంగా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. మంచి చేసే వాళ్లను ఆదరించి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

## విజయనగరం జడ్పీ రేసులో బొత్స అనూష?



**విజయనగరం, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో విజయనగరం జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యంగా జెడ్పీ చైర్‌పర్సన్ పీఠం కోసం వైసీపీ కొత్త వ్యూహానికి పదును పెడుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే వైసీపీని వీడి టీడీపీలో చేరిన తన మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)కి రాజకీయంగా చెక్ పెట్టేందుకు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ తన కుమార్తె బొత్స అనూషను రంగంలోకి దించాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ పదవిని ఈసారి బీసీ (మహిళ)కు రిజర్వ్ చేశారు. ఇదే ఇప్పుడు రాజకీయ సమీకరణాలకు కేంద్ర బిందువుగా మారింది. గతంలో వైసీపీ తరపున జెడ్పీ చైర్మన్‌గా ఉన్న చిన్న శ్రీను, ఇప్పుడు టీడీపీ కూటమి తరపున తన కుమార్తె సిరి సహస్రను బరిలోకి దించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న శ్రీను దూకుడుకు కళ్లెం వేయాలంటే, బొత్స కుటుంబం నుంచే బలమైన అభ్యర్థిని నిలబెట్టాలని వైసీపీ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా వృత్తిరీత్యా డాక్టర్ అయిన బొత్స అనూషను చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం బొత్స అనూష భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఒకవేళ పార్టీ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఆమె విజయనగరం జెడ్పీ చైర్‌పర్సన్ బరిలో నిలవడం ఖాయమని చెబుతున్నారు. ఇదే జరిగితే విజయనగరం జెడ్పీ ఎన్నికల పోరు, బొత్స కుటుంబ సభ్యుల మధ్య ప్రత్యక్ష పోరుగా మారి రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించడం ఖాయం.

## జైలు నుంచి విడుదలైన తర్వాత జగన్ ను కలిసిన ఎమ్మెల్యే విరూపాక్షి



**తాడేపల్లి, పతాకం న్యూస్:** వైసీపీ ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి పార్టీ అధినేత జగన్ ను శనివారం కలిశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. ఇటీవల బెయిల్‌పై విడుదలైన విరుపాక్షికి ఈ సందర్భంగా జగన్ ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని ఆయనకు భరోసా ఇచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం తనపై రాజకీయ కక్షతో తప్పుడు కేసు నమోదు చేసిందని, 68 రోజుల పాటు అన్యాయంగా జైల్లో ఉంచిందని ఈ సందర్భంగా విరూపాక్షి ఆరోపించారు. కర్నూలు జిల్లా చిప్పగిరిలో జరిగిన ఘర్షణకు సంబంధించి విరూపాక్షిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో పోలీసులు విరూపాక్షితో పాటు మరో 40 మందిని అరెస్ట్ చేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వీరందరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో విరూపాక్షి జైలు నుంచి విడుదలయ్యారు. ఈ క్రమంలోనే ఆయన పార్టీ అధినేత జగన్‌ను కలిసి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

## మూడు సీట్ల దగ్గర టీడీపీ పట్టు, ఆరు సీట్ల కోసం జనసేన పంతం..కూటమిలో కొలిక్కిరాని సీట్ల పంచాయితీ



**అమరావతి, పతాకం న్యూస్:** మూడు సీట్ల దగ్గర టీడీపీ పట్టు, ఆరు సీట్ల కోసం జనసేన పంతం వెరసి కూటమిలో పీఠాల పంచాయితీ పీక్స్‌కు చేరింది. అటు అర్ధరాత్రి దాటినా చర్చలు ఓ కొలిక్కి రాకపోవడం ఉత్కంఠ తారస్థాయికి చేరింది. అభ్యర్థులు బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్న వేళ సీట్ల సస్పెన్స్‌కు తెరపడుతుందా? లేక కూటమి రాజకీయాల్లో కొత్త ట్విస్ట్ తప్పదా? అనే చర్చ జోరందుకుంది. స్థానిక ఎన్నికల్లో కూటమి పార్టీల మధ్య సమన్వయం కోసం సాగుతున్న కసరత్తు మేయర్, మున్సిపల్ ఛైర్మన్ పీఠాల దగ్గర చిక్కుముడిగా మారింది. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ఉదయం సీఎం చంద్రబాబుతో సమావేశమై సూచనలు తీసుకున్నారు. అనంతరం జనసేన కార్యాలయానికి వెళ్లి చర్చలు జరిపారు. అక్కడ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు అరగంట పాటు చర్చించారు. ఆ తర్వాత జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్, రాజ్యసభ సభ్యుడు లింగమనేని రమేశ్‌తో చర్చలు కొనసాగించారు. రెండు గంటలకు పైగా సాగిన ఈ సమావేశంలోనూ సీట్ల సర్దుబాటుపై తుది నిర్ణయం తీసుకోలేకపోయారు. జనసేన నేతలతో జరిగిన చర్చల వివరాలను ముఖ్యమంత్రికి వివరించేందుకు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయానికి వెళ్లారు. అయితే తమిళనాడు ముఖ్యమంత్రి జోసఫ్ విజయ్‌తో కలిసి విజయవాడ దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు చంద్రబాబు వెళ్లడంతో చర్చలకు కొంత విరామం ఏర్పడింది. ఉత్సవాల నుంచి తిరిగి వచ్చిన తర్వాత పల్లా, నిమ్మల మరోసారి చంద్రబాబుతో భేటీ అయ్యారు. అర్ధరాత్రి ఒంటి గంట వరకూ చర్చలు కొనసాగాయి. ఓవైపు సీట్ల సర్దుబాటుపై చర్చలు కొనసాగుతుండగానే స్థానిక ఎన్నికలకు జనసేన తన సన్నద్ధతను వేగవంతం చేసింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని పార్టీ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులను ఆదేశించింది. ఈ మేరకు మంగళవారం రాత్రి 'ఎక్స్' వేదికగా సమాచారం పంపించింది. ఆశావహుల దరఖాస్తుల స్వీకరణను జనసేన మూడు దశలుగా విభజించింది. తొలిదశలో కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, నగర పంచాయతీల్లోని వివిధ పదవులకు పోటీ చేయాలనుకునే వారి వివరాలను పంపాలని సూచించింది. రెండో దశలో ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులుగా పోటీ చేసేవారి దరఖాస్తులు సేకరించనుంది. మూడో దశలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులుగా బరిలోకి దిగాలనుకునే వారి వివరాలను తీసుకోనుంది. పార్టీకి అందిన ప్రతి దరఖాస్తును జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించి అభ్యర్థులకు అవకాశం కల్పిస్తారని పార్టీ స్పష్టం చేసింది. ఒకవైపు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు శ్రీకారం చుట్టిన జనసేన మరోవైపు కూటమిలో సీట్ల పంపకాలపై చర్చలు కొనసాగిస్తుండటం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ రెండు పరిణామాల మధ్య స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలపై తుది కసరత్తు ఆసక్తికరంగా మారింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుండటంతో అటు అభ్యర్థుల్లో హడావుడి ఇటు కూటమిలో సీట్ల టెన్షన్ నెలకొంది. బరిలోకి దిగేందుకు ఆశావహులు సమాయత్తమవ్వాల్సిన వేళ సీట్ల సర్దుబాటు మాత్రం ఇంకా సస్పెన్స్‌లోనే ఉంది. ఇవాళ్టికైనా పీఠాల పంచాయితీకి ఫుల్‌స్టాప్ పడుతుందా? లేక కూటమి రాజకీయాల్లో కొత్త ట్విస్ట్‌కు తెరలేస్తుందా? అనే విధంగా తాజా పరిణామాలు ఉత్కంఠ రేపుతున్నాయి.

## వ్యవసాయం కోసం ప్రాణాలను పణంగా పెడుతున్న రైతులు

(మొదటిపేజీ తరువాయి)

తోటలకు రోజువారీ సంరక్షణ అవసరం. ఆకులను కోసి మార్కెట్‌కు తరలించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని నదిని దాటుతున్నారు. ప్రవాహానికి ఎదురొడ్డి నడిచేందుకు నదికి ఇరువైపులా ఒక బలమైన తాడును కట్టుకున్నారు. ఒక చేత్తో ఆ తాడును గట్టిగా పట్టుకుని, నెత్తిన బరువైన తమలపాకుల బుట్టలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను పెట్టుకుని నీటిలోకి దిగుతున్నారు. నడుము లోతు నీటిలో ప్రాణభయంతో నదిని దాటుతున్నారు. ఎన్నో ఏళ్లుగా తాము ఈ సమస్యతో సతమతమవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు వంతెన నిర్మిస్తామని హామీలు ఇవ్వడమే తప్ప, తమ కష్టాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి తాండవ నదిపై శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వంతెన నిర్మిస్తే తమ వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా రవాణా చేసుకోవడంతో పాటు, తమకు ప్రాణాపాయం తప్పుతుందని మాసాహెబ్‌పేట రైతులు వేడుకుంటున్నారు.

# క్యాన్సర్ బాధితురాలికి రూ.25వేల ఆర్థిక సహాయం అందజేసిన 'గొంపచైతన్య' చారిటీ ట్రస్ట్



**దేవరాపల్లి, పతాకం న్యూస్ :** మండలంలోని గ్రామానికి చెందిన పసుపుర్తి సరోజ అనే మహిళ గత కొంతకాలంగా రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఆమెను ఆదుకునేందుకు ' చైతన్య' గొంప చారిటీట్రస్ట్ ముందుకు వచ్చింది. ట్రస్ట్ ఆధ్వర్యంలో బాధితురాలికి రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య గొంప చారిటి వ్యవస్థాపక అధ్యక్షులు మహేశ్వరి నాయుడు, గ్రామ శాఖ అధ్యక్షులు గొర్లె దేముళ్ళు, సత్యబాయి మాష్టారు, గోవిందమ్మ, సత్తి రాజు , చెంబూరి మురళీకృష్ణ (బాబ్జీ), దాన హేముదమ్మ, కోరువాడ శివ ఫాల్గుణ తదితరులు పాల్గొన్నారు. తమకు ఆర్థిక సహాయం అందించి ఆపద్బాంధవులా నిలిచిన ' చైతన్య' గొంప చారిటీ ట్రస్ట్ నిర్వాహకులకు క్యాన్సర్ బాధితురాలు సరోజ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## బస్టాండ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు




**దేవరాపల్లి, పతాకం న్యూస్:** జీ మాడుగుల నియోజకవర్గం, దేవరాపల్లి మండలం, కాశీపురం గ్రామంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎంపీ నిధులుతో బస్టాండ్ నిర్మాణాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని మండల టిడిపి మాజీ అధ్యక్షుడు చీటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అతిధులుగా బస్టాండ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, రావికమతం మండలం పార్టీ పరిశీలకుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, కాశీపురం మాజీ సర్పంచి ఆదిరెడ్డి వరలక్ష్మి, మాడుగుల నియోజకవర్గం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కర్రి సింహాద్రి అప్పలనాయుడు, బండారు శ్రీరామ్ మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆదిరెడ్డి అక్కుతాత, కూటమి నాయకులు, తదితరులు గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహాచలం అప్పన్నను దర్శించుకున్న కలెక్టర్ నిషాంతి



**సింహాచలం, పతాకం న్యూస్:** అల్లూరి సీతారామరాజు (ఏఎస్ఆర్) జిల్లా కలెక్టర్ టి. నిశాంతి బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలంలో వెలసియున్న వరాహ లక్ష్మీనరసిం హస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు దేవస్థానం సహాయ కార్యనిర్వాహణాధికారి పిల్లా శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం, కలెక్టర్ ముందుగా మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం గర్భాలయంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు కలెక్టర్‌కు శేషవస్త్రం సమర్పించి సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు

## జడ్పీ సీఈవోగా వాసుదేవరావు బాధ్యతల స్వీకరణ

**పాడేరు, పతాకం న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిగా పి.వాసుదేవరావు బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా ఏర్పడిన జిల్లా పరిషత్‌లకు సీఈవోల నియామకంలో భాగంగా కాకినాడలోని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిగా పని చేస్తున్న పి.వాసుదేవరావుకు పదోన్నతి కల్పించి అల్లూరి జిల్లాకు సీఈవోగా నియమించిన సంగతి తెలిసిందే. దీంతో ఇక్కడికి వచ్చిన ఆయన తొలుత మోదకొండమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆయనను సత్కరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన జడ్పీ కార్యాలయానికి చేరుకుని సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో జడ్పీ సేవలను ప్రతి ప్రాంతానికి అందేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## కైలాస పరబత్ హోటల్‌లో నిల్వ ఆహారం..

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** నగరంలోని లాసన్స్ బే కాలనీలో గల కైలాస పరబత్ హోటల్‌లో ఆహార భద్రత, ప్రమాణాల శాఖ అధికారులు నిల్వ ఆహారాన్ని గుర్తిం చారు. ఆన్‌లైన్ ద్వారా ఆహార విక్రయాలకు అనుమతులు కలిగిన ఉన్న ఈ హోటల్‌లో పారిశు ధ్య పరిస్థితులు, ఆహార తయారీ, నిల్వ విధానాలు, లైసెన్స్ వంటి వాటిని తనిఖీ చేసేందుకు వెళ్లారు. రెండు రోజుల కిందట వండి నిల్వ చేసిన కూరలు, రెండు, మూడు రోజులు క్రితం తయారుచేసిన ఆహార పదార్థాలు, సుమారు వారం కిందట వండిన పదార్థాలను డీప్ ఫ్రీజర్, రిఫ్రిజరేటర్‌లో నిల్వ చేసినట్టు ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. ఆయా ఆహార పదార్థాలను వేడి చేసి వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్టు తేల్చారు. సుమారు 46 కిలోల నిల్వ ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్న అధికారులు నిబంధనల ప్రకారం వాటిని ధ్వంసం చేయడంతోపాటు కేసు నమోదు చేశారు. నమూనాలను తనిఖీల నిమిత్తం పంపించినట్టు అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో జిల్లా సేఫ్టీ ఆఫీసర్ జీవీ అప్పారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జీవీఎంసీలో 120 వార్డులకు రిజర్వేషన్లు ఖరారు



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** జీవీఎంసీ పరిధిలోని 120 వార్డులకు రిజర్వేషన్లు ఖరారుచేస్తూ జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఏ వార్డును ఏ కేటగిరీకి కేటాయించారో నోటిఫై చేయడంతో ఇక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేయడమే మిగిలింది. జీవీఎంసీ పరిధిలోని 98 వార్డులను 120 వార్డులుగా పునర్విభజన చేయడంతో జనాభా ప్రాతిపదికన ఎస్టీ, ఎస్టీ, బీసీ, మహిళలకు ఎన్ని వార్డులు కేటాయించాలనే దానిపై రాష్ట్ర ఎన్నికల సంఘం గెజిట్ జారీచేసిన విషయం తెలిసిందే. జీవీఎంసీ పరిధిలో ఎస్టీలకు ఒక వార్డు కేటాయించగా, ఎస్సీ జనరల్‌కు ఐదు, ఎస్సీ మహిళలకు ఐదు, బీసీ జనరల్‌కు 25, బీసీ మహిళలకు 24, ఓపెన్ కేటగిరీ/ జనరల్‌కు 29, జనరల్ మహిళలకు 31 వార్డులను కేటాయించాలని సూచించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన లెక్కల ప్రాతిపదికన ఏ కేటగిరీకి ఏఏ వార్డులు కేటాయించవచ్చునో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ ప్రతిపాదనలు తయారుచేసి జిల్లా ఎన్నికల అధికారి హోదాలో ఉన్న కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌కు పంపించారు. వాటిని పరిశీలించిన కలెక్టర్ వార్డుల రిజర్వేషన్‌ను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

**ఎవరెవరికి ఏఏ వార్డులు అంటే,,,**

**ఎస్టీ జనరల్:** 105, **ఎస్సీ జనరల్:** 17, 33, 64, 74, 76, **ఎస్సీ మహిళ:** 1, 32, 56, 57, 70, **బీసీ జనరల్:** 2, 14, 15, 31, 34, 37, 48, 58, 60, 61, 62, 72, 73, 80, 83, 87, 90, 93, 102, 106, 113, 114, 116, 117, 120, **బీసీ మహిళ:** 4, 5, 7, 9, 13, 16, 22, 23, 36, 38, 41, 42, 46, 47, 55, 59, 66, 78, 94, 107, 108, 109, 111, **అన్ రిజర్వుడ్/జనరల్:** 6, 11, 18, 25, 26, 29, 30, 35, 39, 45, 50, 54, 68, 69, 79, 86, 88, 91, 95, 96, 97, 98, 99, 100, 101, 103, 104, 115, 119, **జనరల్ మహిళ:** 3, 10, 12, 19, 20, 21, 24, 27, 28, 40, 43, 44, 49, 51, 52, 53, 61, 63, 65, 67, 71, 75, 77, 82, 84, 85, 89, 92, 110, 112, 118.

## జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ ర్యాలీ




**విశాఖపట్నం, పతాకం న్యూస్:** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ-డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జగదాంబ జంక్షన్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ఈరోజు ర్యాలీ ప్రదర్శన జరిగింది. ప్రదర్శన మధ్యలోనే పోలీసులు విద్యార్థి యువజన నాయకులపై పిడుగుద్దులతో అత్యుత్సాహం ప్రదర్శించి అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యకు హక్కు అయినా ఓటు హక్కును కాలు రాస్తున్న ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని. ఇప్పటికే దేశంలో వివిధ రాష్ట్రాల్లో 13 కోట్ల ఓట్లను చోరీ చేశారన్నారు. అలాంటి జ్ఞానేశ్ కుమార్ నీ విధుల నుంచి తొలగించకుండా బీజేపీ ప్రభుత్వం అదనపు భద్రతను ఇచ్చి రక్షిస్తుందని చెప్పారు. దీన్ని ప్రశ్నిస్తూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతపై నిర్బంధం ప్రయోగిస్తున్నారని , దేశ రాజధానిలో విద్యార్థి యువజన నాయకులు పై అత్యంత పైశాచికంగా దాడి చేశారని తెలిపారు. ఢిల్లీలో ఏ రకంగా అయితే పోలీసులు దాడి చేశారో విశాఖపట్నంలో కూడా పోలీసులు అదే తరహాలో విద్యార్థి యువజన నాయకులు పై నిర్బంధం ప్రయోగించి అక్రమ అరెస్టులు చేశారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కడం మానేసి ఓట్లు చోరీ చేసిన జ్ఞానేశ్ కుమార్ ను తక్షణమే తొలగించాలని లేనిపక్షంలో ఈ ఉద్యమాలు దేశవ్యాప్తంగా మరింత తీవ్ర స్థాయికి చేరుకుంటాయని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ గా హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జి అజయ్ , సాయి తేజ , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కౌశిక్ , మౌనిక , ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నరేష్ , జిల్లా కమిటీ సభ్యులు సంజయ్, ప్రగతి, భారతి హృదయ, తులసి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఈ రాజు , మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్రావణ్ , ప్రభు తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లా జెడ్పీ ఛైర్మన్ పీఠం కోసం కూటమి, వైసీపీ కసరత్తులు..




**అల్లూరి జిల్లా, పతాకం న్యూస్:** ఇన్నాళ్లూ ఉమ్మడి విశాఖపట్నంలో ఉండే జిల్లా పరిషత్... ఇకపై కొత్త జిల్లాల వారీగా ఏర్పడడంతో అన్ని రాజకీయ పార్టీల చూపు దానిపైనే పడింది. పాడేరు కేంద్రంగా 2022లోనే నూతన జిల్లా ఏర్పడినప్పటికీ ఈ ఏడాది జిల్లా పరిషత్ ఏర్పడడంతో రానున్న ఎన్నికల్లో చైర్మన్ పీఠాన్ని చేజిక్కించుకోవాలని అటు అధికార పక్షం, ఇటు విపక్షం సైతం పోటా పోటీగా ప్రయత్నాలు సాగిస్తున్నాయి. జిల్లాలోని ప్రతి మండలంలో జడ్పీటీసీ స్థానాలను గెలుపొందాలనే లక్ష్యంతో కూటమి, వైసీపీ నేతలు ముమ్మరంగా వ్యూహాలు రచిస్తున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్, జడ్పీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారైన వెంటనే దానికి అనుగుణంగా తమ అభ్యర్థులను ఎంపిక చేయాలనే ఆలోచనతో రాజకీయ పార్టీలున్నాయి. అయితే రిజర్వేషన్ల ఖరారుకు అనుగుణంగానే ఒక్కో మండలానికి ఇద్దరు చొప్పున అభ్యర్థులను పరిశీలనలో ఉంచారు. దీంతో జిల్లాలోని పదకొండు మండలాల్లోని జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లుగా ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వంజంగి కాంతమ్మ, జల్లిపల్లి సుభద్రలు బాధ్యతలు నిర్వర్తించడంతో జడ్పీ పీఠంపై మన్యంలోని అన్ని పార్టీల నేతల దృష్టి ఉంది. ఈ తరుణంలో జిల్లాలోనే జిల్లా పరిషత్ ఏర్పాటు కావడంతో అది మరింతగా బలపడింది. దీంతో పార్టీలతో పాటు మండలాల్లో సైతం తాము జడ్పీ పీఠాన్ని దక్కించుకోవాలనే ఆశ అన్ని పార్టీల నేతల్లోనూ బలంగా నాటుకుంది. ఇన్నాళ్లూ ఏజెన్సీలో ఎంపీ, ఎమ్మెల్యే స్థానాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. అయితే తాజాగా జిల్లా పరిషత్ పీఠంపైనా అధికంగా ఆశలు పెట్టుకుంటున్నారు. అలాగే ఆయా పార్టీల అధిష్టానాలు సైతం ప్రస్తుతం అల్లూరి జిల్లాలోని జడ్పీ చైర్మన్ పదవిని దక్కించుకోవాలనే లక్ష్యంతోనే చాపకింద నీరులా ఎవరి వ్యూహాలు వాళ్లు పన్నుతున్నారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రస్తావనలో జడ్పీ పీఠంపైనే అధికంగా జిల్లాలో చర్చ జరుగుతున్నది.

## బొండాం కొత్తవలస రోడ్డు పూర్తి



**అరకులోయ, పతాకం న్యూస్:** ఎట్టకేలకు బొండాం కొత్తవలస గ్రామానికి రహదారి నిర్మాణం పూర్తయింది. గత టీడీపీ ప్రభుత్వంలో ఈ రహదారితో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అయితే ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం బిల్లులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక మళ్లీ పనులకు కదలిక వచ్చింది. ఎట్టకేలకు బొండాం కొత్తవలస నుంచి పెద్దగెడ్డ వంతెన వరకు తారు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. టీడబ్ల్యూ డీఈఈ అభిషేక్ పర్యవేక్షణలో ఈ పనులు పూర్తయ్యాయి. రహదారి నిర్మాణం పూర్తి కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక ఎన్నికల సందడి మొదలు



**పాడేరు, పతాకం న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం ఆసన్నం కావడంతో జిల్లాలో సందడి మొదలైంది. ఎంపీడీవో, జిల్లాపరిషత్ కార్యాలయ సిబ్బంది ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఎంపీడీవో కార్యాలయంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ కార్యాలయానికి అమరావతి నుంచి వచ్చిన ఎన్నికల సామగ్రిని(స్టేషనరీ) జిల్లాలోని 11 మండలాలకు పోలింగ్ కేంద్రాల వారీగా తరలించేందుకు సిబ్బంది సిద్ధం చేస్తున్నారు. అలాగే పాడేరు మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఎంపీడీవో జె.తేజరతన్, డిప్యూటీ ఎంపీడీవో ఆర్‌వీఎస్ రమేశ్ పర్యవేక్షిస్తున్నారు. మండలంలోని 26 పంచాయతీల్లో 246 వార్డులకు 492 బ్యాలెట్ బాక్సులు అవసరంకాగా, ప్రస్తుతం కార్యాలయంలో ఉన్న బాక్సులను పరిశీలించి సిద్ధంగా ఉన్న 150 బాక్సులను శుభ్రం చేయించారు. మరో 342 కొత్త బ్యాలెట్ బాక్సులు అమరావతి నుంచి రానున్నాయని వారు తెలిపారు. అదే విధంగా ఎంపీటీసీ ఓట్ల లెక్కింపు, స్ట్రాంగ్‌రూమ్ ఏర్పాటుకు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

## జనసేనలో చేరిన వంగవీటి రాధాకృష్ణ..

**అమరావతి, పతాకం న్యూస్:** మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణతోపాటు తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ బుధవారం జనసేన పార్టీలో చేరారు. రాజధాని అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వారిద్దరికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుండువా కప్పి.. పార్టీలోకి ఆహ్వానించారు. విజయవాడ మేయర్ రేసులో వంగవీటి రాధాకృష్ణ, తిరుపతి మేయర్ రేసులో ప్రణీత్ ప్రమోద్ ఉన్నట్లు సమాచారం.

## జూనియర్ కాలేజీల్లో భర్తీకాని పీడీ పోస్టులు.. క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు



**ఇచ్ఛాపురం, పతాకం న్యూస్:** కళాశాల స్థాయిలో క్రీడలకు సంబంధించి ప్రోత్సాహం కరువవుతోంది. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా.. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఇంతవరకూ పీడీ పోస్టులు భర్తీ చేయలేదు. కనీసం తాత్కాలిక ప్రాతిపదికనైనా నియమించలేదు. మైదానాలు ఉన్నా క్రీడల నిర్వహణ లేదు. జిల్లాలో 38 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. సుమారు 10 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ వీరికి క్రీడల్లో శిక్షణ ఇచ్చేందుకు కనీస స్థాయిలో ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు సైతం లేకపోవడం దారుణం. గతంలో జూనియర్ కాలేజీల్లో ఎన్ఎస్సీ, ఎన్ఎస్ఎస్ విభాగాలు కొనసాగేవి. ఏటా వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాపోటీలు నిర్వహించేవారు. కానీ వారు పదవీవిరమణ తరువాత కొత్తగా పోస్టులు భర్తీ చేయలేదు. సబ్జెక్టు బోధకుల మాదిరిగా కాంట్రాక్టు ప్రాతిపదికన నియమించలేదు. దీంతో కాలేజీల్లో క్రీడా శిక్షణ లేకుండా పోయింది. జిల్లాకేంద్రంలో ప్రభుత్వ కాలేజీల్లో సైతం క్రీడలు కరువయ్యాయి. జిల్లాలో చాలా ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మైదానాలు లేవు. 38 కాలేజీలకుగాను 4 కాలేజీల్లో అసలు మైదానాలే లేవు. 21 కాలేజీల్లో మైదానాలు సరైన నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారాయి. కొన్నిచోట్ల గత వైసీపీ సర్కారు నాడు-నేడు పనుల పేరిట అస్తవ్యస్తంగా మార్చేసింది. భవన నిర్మాణ సామగ్రితో పాటు తొలగించిన భవనాలకు సంబంధించి వేస్ట్ మెటీరియల్‌ను పడేసింది. దీంతో ఆటలు అనేవి లేకుండా పోయాయి. ఐదేళ్లపాటు ప్రభుత్వ కాలేజీ స్థాయిలో క్రీడాపోటీలు కూడా నిర్వహించలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వ్యాయామ ఉపాధ్యాయులను నియమించాలని, మైదానాలను మెరుగుపరచాలని పలువురు విద్యార్థులు కోరుతున్నారు.

## రిమ్స్‌కు రూ.4.52 కోట్ల వైద్య పరికరాలు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)ను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా, రాష్ట్రంలోనే ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) సీఎస్ఆర్ నిధులు రూ.4.52 కోట్లతో సమకూర్చిన 72 వైద్య పరికరాలను, రిమ్స్‌లో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. కొత్త పరికరాలతో పేదలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. రిమ్స్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్య పరికరాలను పరిశీలించిన అనంతరం రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. కొత్తగా సమకూర్చిన పరికరాల్లో కొన్ని రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అందుబాటులో లేవన్నారు. వీటితో రక్త పరీక్షలు, శస్త్రచికిత్సలు వేగంగా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. చిన్న కారణాలతో విలువైన పరికరాలను మూలనపడేయకుండా, వాటిని పూర్తిస్థాయిలో వినియోగించాలని సూచించారు. రెండు నెలల తర్వాత పరికరాల పనితీరుపై సమీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేశారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. గతంలో సరైన పరికరాలు లేని జీజీహెచ్‌లో ఆధునిక సౌకర్యాలు సమకూరడం సంతోషకరమన్నారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. ఆధునిక పరికరాలను సమకూర్చుకోవడం ఒక ఎత్తయితే, వాటిని సక్రమంగా నిర్వహించడం మరో ఎత్తన్నారు. కార్యక్రమంలో జీజీహెచ్ జేడీ రాజశేఖరరెడ్డి, సూపరింటెండెంట్ సౌమిని, శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, ఐఓసీ ప్రతినిధి పీయూష్ మిట్టల్, నిర్మాణ్ సంస్థ ప్రతినిధి మయూర్ పట్నాల, మామిడి గోవిందరావు, వివిధ విభాగాల అధిపతులు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ మహిళకు కేటాయింపు.. ఏలాగైనా మున్సిపల్ ఛైర్మన్ పదవిని దక్కించుకోవాలని
## రాత్రికి రాత్రే టీడీపీ యువనేత ప్రేమ వివాహం



**పార్వతీపురం, పతాకం న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరుకు చెందిన టీడీపీ నేత, మాజీ కౌన్సిలర్ వైకుంఠపు హర్షవర్ధన్ మున్సిపల్ ఛైర్మన్ పదవిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. అధ్యక్ష పీఠం బీసీ మహిళకు కేటాయిస్తూ రిజర్వేషన్ ఖరారైంది. కానీ తీరా రిజర్వేషన్లు మారడంతో నిరాశ లోనయ్యాడు. ఎందుకంటే ఆ స్థానాన్ని బీసీ మహిళకు కేటాయించారు. అయినా ఎలాగైనా తమ కుటుంబానికి పదవి దక్కాలని ఆ నేత అనుకున్నాడు. ఈ క్రమంలోనే రిజర్వేషన్ ప్రకటన వెలువడిన 24 గంటల్లోనే ప్రేమించిన యువతిని వివాహం చేసుకున్నాడు. తన భార్యకు పార్టీ టికెట్ దక్కేలా ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఈ సంఘటన పార్వతీపురం మన్యం జిల్లాలో చోటుచేసుకుంది. తనకు అవకాశం లేకపోవడంతో మహిళల కోటాలో భార్యనైనా నిలబెట్టాలనుకున్నాడు. దీంతో తమ కుటుంబానికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి దక్కుతుందన్న ఆశతో ఉన్నపళంగా పెళ్లిపీటలెక్కాడు. ఇందుకోసం హర్షవర్ధన్? వెంటనే ఇంట్లో పెద్దలను ఒప్పించి ప్రేమించిన అమ్మాయి మంజీరను స్థానిక ఆలయంలో మంగళవారం వివాహం చేసుకున్నాడు. తన భార్యకు పార్టీ టికెట్ దక్కేలా ప్రయత్నాలు ప్రారంభించాడు.

# కోడిశ-కడగండి వయా గజిలి బీటీ రహదారి పనులు పూర్తి..



**సీతంపేట, పతాకం న్యూస్:** సీతంపేట ఏజెన్సీలో మారుమూల ప్రాంతమైన కోడిశ-కడగండి వయా గజిలి గ్రామానికి ఎట్టకేలకు బీటీ రహదారి పనులు పూర్తయ్యాయి. ప్రభుత్వ చొరవతో ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో గిరిజన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కోడిశ నుండి కడగండి వరకు వరకు నిర్మించిన బీటి రహదారి పూర్తిగా ఛిద్రమైంది. రోడ్డు పొడవునా పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. కనీసం నడిచి కూడా రాకపోకలు సాగించలేని పరిస్థితి. అత్యవసర వేళల్లో 108 వాహనంతోపాటు బైక్‌లు ఆటోలు, వ్యాన్‌లు కూడా ఆయా గ్రామాల్లోకి రావడం లేదు. దీంతో ఆప్రాంత గిరిజనులు కొన్నేళ్ల పాటు నానా అవస్థలు పడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. దీంతో రాష్ట్ర సర్కారు.. ఈ రోడ్డు నిర్మాణానికి రూ.3కోట్ల (సాస్కి-స్పెషల్ అసిస్టెంట్స్ టు స్టేట్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) కేంద్ర నిధులు మంజూరుచేసింది. ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో కోడిశ జంక్షన్ నుంచి గుడ్డిమీదగూడ జంక్షన్ మీదుగా కడగండి వయా గజిలి వరకు మొత్తంగా 7.2కిలోమీటర్ల మేర బీటి రహదారి నిర్మాణం శరవేగంగా పూర్తయింది. దీంతో ఓంద్రుజోల, కడగండివలస, భూచెంద్రి, గులుమూరు, గుడ్డిమీదగూడ, జొన్నడుగూడ, రోలుగుడ్డి తదితర గిరిజన గ్రామాల ప్రజలకు దారి కష్టాలు తప్పాయి.

## కిడ్నీ సమస్యకు పరిశ్రమ వ్యర్థాలా.. తాగునీరా ?



**గరుగుబిల్లి, పతాకం న్యూస్:** కిడ్నీ సమస్యకు కారణం.. పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమ నుంచి వెలువడే వ్యర్థాలా లేక తాగునీరా? అన్నది తెలుకుకునేందుకే చిలకాం వచ్చామని విశాఖ జోనల్ సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ టి.సుదర్శనమ్ తెలిపారు. ఈ గ్రామానికి ఆనుకుని ఉన్న రాతి గుట్టలు కూడా వ్యాధి ప్రబలడానికి కారణమా? అన్నది తేలాల్సి ఉందన్నారు. వాస్తవాలను తెలుసుకునేందుకే చిలకాం గ్రామంలో ప్రత్యేక పరిశీలన చేస్తున్నామని ఆయన తెలిపారు. చిలకాంలోని ఎస్సీ, బీసీ కాలనీతో పాటు పేపర్ ప్లేట్లు తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కిడ్నీ సమస్య కారణంగా మృతి చెందిన వారి వివరాలతో పాటు డయాలసిస్‌కు దూరంగా ఉండి వైద్య సేవలు పొందుతున్న వారి వివరాలను సేకరించారు. గ్రామంలో భూగర్భ జలాలు కాలుష్యంపై సమగ్ర విచారణ నిర్వహించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ పి.కృష్ణయ్య, కార్యదర్శి శరవణ ఆదేశాల మేరకు ఇక్కడకు వచ్చామన్నారు. 'చిలకాంలో తాగునీటి వనరుల శాంపిల్స్‌ను సేకరించి ప్రయోగశాలలో పరీక్షలు నిర్వహిస్తాం. పర్యావరణ అనుమతులు లేకుండా పేపర్ ప్లేట్లు తయారీ పరిశ్రమ నిర్వహిస్తున్నట్లు గుర్తించాం. పూర్తిస్థాయిలో అనుమతులు పొందే వరకు పరిశ్రమను మూసి వేయాలని ఆదేశించాం. చిలకాంలో కిడ్నీ సమస్య కారణంగా పదకొండు మంది మృతి చెందిన సంఘటన దృష్ట్యా పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాం. కలుషిత నీటిని తాగిన కారణంగా ఇదంతా జరుగుతుందా లేదా, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అన్న దానిపై లోతుగా విచారణ చేపడతాం. భూగర్భ జలాల నాణ్యతను శాస్త్రీయంగా పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే గ్రామంలో సోయల్, నీటి పరీక్షల నిర్వహణకు అవసరమైన శాంపిల్స్‌ను సేకరించాం. శాస్త్రీయ ఆధారాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం గ్రామంలో ఉన్న బోరు నీటిని ఎవరూ వాడరాదు. శుద్ధి చేసిన నీటిని ఉపయోగించాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించిన పరిస్థితులపై ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తాం.' అని ఆయన తెలిపారు. ఈ పరిశీలనలో సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్టు వీరేంద్రకుమార్, ఈఈలు పి.శ్రీనివాసరావు, బి.కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు సీజేపీ నేతలకు 5 రోజుల జ్యుడీషియల్ కస్టడీ.. తీహార్ జైలుకు తరలింపు




**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిబంధనలు ఉల్లంఘించి నిరసన తెలిపిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలకు కోర్టు షాక్ ఇచ్చింది. పార్టీ నాయకులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలను ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపుతూ ఈ ఉదయం ప్రత్యేక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. మరో నేత అజింక్యా షిండేను రూ.5,000 వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిన్న ఉదయం 14 మంది సీజేపీ సభ్యులు జంతర్ మంతర్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి, ప్రైవేటు ఆస్తుల గుండా లోపలికి చొరబడి వారు నినాదాలు చేశారు. దీంతో పోలీసులు వారిని ముందస్తు అరెస్ట్ చేశారు. సౌరవ్, అశుతోష్ గతంలోనూ ఇలాంటి చర్యలకు పాల్పడ్డారని, శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించారని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో వీరిద్దరినీ తీహార్ జైలుకు పంపాలని మేజిస్ట్రేట్ ఆదేశించారు. కోర్టు ఆదేశాలతో వీరిని తీహార్ జైలుకు పోలీసులు తరలించారు. ఈ అరెస్టులపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే తీవ్రంగా స్పందించారు. "దేశంలో ఎమర్జెన్సీ విధించాలనుకుంటే అధికారికంగా ప్రకటించండి. జంతర్ మంతర్ వద్ద జాతీయ జెండా ఊపినందుకే ఐదు రోజులు జైల్లో పెట్టే ఈ అనధికారిక ఎమర్జెన్సీ ఎందుకు?" అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఢిల్లీ పోలీసులు ఈ నెల 11న జంతర్ మంతర్‌ను నిరసనల వేదిక జాబితా నుంచి తొలగించారు. అనుమతి లేని ప్రాంతంలోకి చొరబడటం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం వంటి అభియోగాలపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అల్లర్లు, గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని శ్రీకాకుళం డీఎస్పీ ధనుంజయనాయుడు హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్ని కల నేపథ్యంలో నగరంలోని దమ్మలవీధిలో ప్రజలకు అవ గాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండా లన్నారు. గంజాయి వంటి మత్తు పదా ర్థాలను రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. రౌడీషీ టర్లు, పదే పదే తగాదాలు సృష్టించే వ్యక్తులపై నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు లకు సహకరించాలని కోరారు. సీఐ పైడిపు నాయుడు, ఎస్ఐ హరికృష్ణ పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనతో లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్




**పార్వతీపురం, పతాకం న్యూస్:** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజనతో లబ్ధిదారులకు ఉచితంగా విద్యుత్ పొందొచ్చని, అదనంగా రాయితీ కూడా వర్తిస్తుందని ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ వైశాలి తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో పట్టణంలో'సేవ సేతు' ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పర్యావరణహిత ఆలోచనలను వ్యవస్థీకృతం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. సోలార్ రూఫ్ టాప్ అమర్చుకోవడం వల్ల వినియోగదారులకు విద్యుత్ బిల్లుల భారం గణనీయంగా తగ్గుతుందన్నారు అనంతరం ఏపీఈపీడీసీఎల్ జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ ఎస్.త్రినాథరావు మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ యోజన పథకాన్ని జిల్లాలో పక్కాగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 14,110 మందిని అర్హులుగా ఎంపిక చేయగా 9వేల వరకు సోలార్ పరికరాలు అమర్చామని తెలిపారు. ఈ ఏడాది డిసెంబరు 31 నాటికి శతశాతం లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. ఎస్టీ, ఎస్సీలకైతే రాయితీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈలు ఆర్.రామునాయుడు, డి.పురుషోత్తమ్, డీఈఈ వి.రంగారావు, ఏఈలు పాల్గొన్నారు.

## వెడెక్కిన రాజకీయాలు

(మొదటిపేజీ తరువాయి)

లాలం ఫ్యామిలీ అంతా ఉన్నట్టు సమాచారం. ఎట్టి పరిస్థితుల్లో లాలం భవానికే జిల్లా పరిషత్ చైర్మన్ పదవి వరిస్తుందని సమాచారం...సన్నిహితులు రాజకీయ వర్గాలు అనుకుంటూ ఉన్నారు.

చిడికాడ మండల మాజీ జెడ్పిటిసి పీవీజే కుమార్ సతీమణి, సత్యవతి రాజకీయ అనుభవం ఐదు సంవత్సరాలు పాటు జడ్పిటిసి గా సేవలు , మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ శిష్యుడు, శిష్యులుగా పేరు, అనుభవం నమ్ముకున్న పార్టీకి వమ్ము చేయకుండా పార్టీలో ఉంటూ సేవలందిస్తున్న సత్యవతికి జడ్పీ చైర్మన్ ఇచ్చే అవకాశం ఉందని సమాచారం.ఇప్పటికే ఫ్యామిలీ మొత్తం విజయవాడలో పార్టీ అధినేతను కలవటానికి వెళ్ళినట్టు సమాచారం.

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మేజర్ పంచాయితీ మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ జడ్పిటిసి గాలి వరలక్ష్మి ఇప్పటికే పావులు కదిపినట్టు తెలుస్తూ ఉన్నది. జిల్లా పరిషత్ చైర్మన్ కావాలని మంత్రి లోకేష్ గారికి విన్నపిచ్చుకున్నట్టు సమాచారం వస్తుంది. గాలి వరలక్ష్మి జడ్పిటిసిగా, స్టాండింగ్ కమిటీ చైర్ పర్సన్ గా, విజిలెన్స్ కమిటీ బోర్డు మెంబర్ గా, జడ్పిటిసి గా సేవలందించిన సమయములో బెస్ట్ జడ్పిటిసి అవార్డు నారా లోకేష్ పంచాయతీరాజ్ మినిస్టర్ గా ఉన్నప్పుడు 2017-18 లో అవార్డు తీసుకోవడం జరిగింది. 2019 2024 జడ్పిటిసిగా పోటీ చేస్తే ఆనాడు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక సంస్థలు ఎన్నికలు బాయ్ కట్ చేయమంటే మొదటిగా అనకాపల్లి జిల్లాలోని జడ్పిటిసిగా పోటీ చేసి బాయ్ కట్ చేశారు. నేను కూడా జిల్లా పరిషత్ చైర్మన్ రెసులో ఉన్నానని ఇప్పటికే మంత్రి నారా లోకేష్ దృష్టిలో పెట్టినట్టు సమాచారం.. దరఖాస్తు చేసుకున్నట్టు వినిపిస్తూ ఉన్నది...

జిల్లా పరిషత్ చైర్మన్ రసవత్తర పోరులో అనూహ్యాశీగా రెండు కొత్త పేర్లు రావటం, ఒకపక్క మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, వెలమ కార్పొరేషన్ చైర్మన్ సతీమణి మధ్య పోటీ రసవత్రంగా మారింది. ఎవరికి వరిస్తుందో మరి కొద్ది రోజుల్లో తేలిపోనుంది

# గంగానదిలో బోటు మునక.. 8 మంది చిన్నారులు సహా 11 మంది మృతి



**బీహార్, పతాకం న్యూస్:** బిహార్‌లోని వైశాలి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. గంగా నదిలో ప్రయాణికులతో వెళ్తున్న ఒక పడవ బోల్తా పడటంతో 8 మంది చిన్నారులు సహా 11 మంది ప్రాణాలు కోల్పోయారు. రాఘోపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్‌పూర్ శ్యామ్‌చంద్ గ్రామ సమీపంలో మంగళవారం ఈ దుర్ఘటన జరిగింది. బాధితులంతా ఒక విందు కార్యక్రమానికి హాజరయ్యేందుకు పడవలో ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాద సమయంలో పడవలో సుమారు 15 నుంచి 20 మంది వరకు ఉన్నట్టు తెలిసింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, అధికార యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించాయి. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్) బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ ప్రమాదంలో పలువురిని కాపాడి, గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులే ఉన్నారని వైశాలి జిల్లా మేజిస్ట్రేట్ వర్షా సింగ్ తెలిపారు. ఈ దురదృష్టకర ఘటనపై ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి, ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇది చాలా బాధాకరమని పేర్కొంటూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

# డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం



**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీ కోసం జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) షార్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని వేలాది మంది అభ్యర్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది. 2026 అక్టోబర్ 13న విడుదలైన నోటిఫికేషన్ ద్వారా సాధారణ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలలో 2,111 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో ఎస్టీ, ఎస్‌ఏ కేటగిరీలలో మరో 350 పోస్టులను, సొసైటీస్ కేటగిరీలో 260 పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పోస్టుల వారీగా ఖాళీలు, రిజర్వేషన్ల వివరాలు, ఇతర ముఖ్య సమాచారంతో కూడిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను మరో మూడు వారాల్లో విడుదల చేసే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రకటన వెలువడింది. పూర్తి నోటిఫికేషన్ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది.

# పత్తికి గరిష్ఠంగా క్వింటాల్‌కు 9,200 రూపాయల ధర



**కరీంనగర్, పతాకం న్యూస్:** పత్తి రైతులకు ఈ ఏడాది ధరలు ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభంలోనే మద్దతు ధరను మించి లభిస్తుండడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా 9,200 రూపాయల ధర పలికింది. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో గత సీజన్‌లో సీసీఐ క్వింటాల్‌కు 8,110 మద్దతు ధర చొప్పున 10,666 మంది రైతుల నుంచి 1,45,057 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసింది. ఇదే సమయంలో ప్రైవేటు వ్యాపారులు 1,18,638 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేశారు. ఈ ఏడాది పత్తికి ప్రభుత్వం క్వింటాల్‌కు 8,667 రూపా యలు మద్దతు ధర నిర్ణయించగా, మార్కెట్‌లో అంతకుమించి ధరలు పలుకుతున్నాయి.

# క్యూఆర్ కోడ్ విధానాన్ని నిలుపుదల చేయాలి



**ఎస్.కోట, పతాకం న్యూస్:** రేషన్ బియ్యం బస్తాలపై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసే విధానాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయాలని రేషన్ డీలర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొణదం ఉమాశంకరరావు కోరారు. తహసీల్దార్ డి.శ్రీనివాసరావుకు వినతి పత్రం అందించారు. ఆధునాతన క్యూఆర్ స్కానింగ్ పరికరాలు డీలర్లకు అందుబాటులోకి తెచ్చిన తరువాత ఆ విధానాన్ని అమలు చేయాలని కోరారు. డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. రేషన్‌డీలర్ల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరావు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని తాత్కాలికంగా నిలుపుదల చేయాలని కోరారు. క్వింటాకు రూ.200 చొప్పున కమీషన్‌తో పాటు నిర్వహణా ఖర్చుల కింద నెలకు రూ.5వేలు డీలర్లకు ఇవ్వాలని కోరారు. ఖాళీ గోనె సంచులను అప్పగించాలనే ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

# 70 రోజుల తర్వాత పాపికొండల విహారయాత్ర ప్రారంభం



**రాజమహేంద్రవరం, పతాకం న్యూస్:** పాపికొండలు పేరు వినగానే కళ్ల ముందు రమణీయమైన ప్రకృతి దృశ్యాలు సాక్షాత్కరిస్తాయి. ఒకవైపు ఆకాశాన్ని తాకే ఎత్తైన కొండలు. మరోవైపు అల్లంత దూరంలో కనిపించే చిన్న చిన్న గూడేలు. అంతేకాక ఎన్నో ఉపనదులను తనలో కలుపుకొని వరదల సమయంలో ఉగ్రరూపం దాల్చి, సువిశాలంగా కనిపించే గోదావరి పాపికొండల వద్దకు వచ్చే సరికి ఒదిగిపోయి వేగంగా ఉరకలెత్తుతుంది. పర్వతశ్రేణుల నడుమ హొయలొలుకుతూ, వయ్యారాలు పోతూ సాగే నీటి ప్రవాహాన్ని పర్యాటకులను మదిని దోచేస్తుంది. మరోవైపు కొండల నడుమ ప్రవహించే గోదారి అలలపై లాంచీ ప్రయాణం సందర్శకులను కట్టిపడేస్తుంది. ఈ మధురానుభూతిని ఆస్వాదించడానికి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశవ్యాప్తంగా పర్యాటకులు వస్తుంటారు. అటువంటి అందాల గోదారమ్మను కనులారా వీక్షించి, మనసారా ఆస్వాదించేందుకు వేళైంది. ఇటీవల గోదావరి వరదల నేపథ్యంలో పాపికొండలు విహారయాత్ర దాదాపు 70 రోజులకు పైగా పాపికొండల విహారయాత్ర నిలిచిపోయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వరద నీరు తగ్గడంతో రంపచోడవరం సబ్ కలెక్టర్ పృథ్వీరాజ్ కుమార్ మళ్లీ యాత్రకు అనుమతులు మంజూరు చేశారు. ఇప్పటికే పాఠశాలలకు దసరా సెలవులు ప్రారంభమయ్యాయి. దీంతో యాత్ర ప్రారంభమైంది.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

బోట్ ఎక్కిన ప్రతి పర్యాటకుడు నిర్వాహకుల నుంచి లైఫ్ జాకెట్‌ను తప్పనిసరిగా అడిగి తీసుకుని ధరించాలి.

బోట్ ప్రయాణిస్తున్నప్పుడు ఫొటోలు లేదా సెల్ఫీలు తీసుకునేందుకు అంచులు వద్ద నిలబడటం ప్రమాదకరం.

యాత్ర ముగిసేవరకూ చిన్న పిల్లలను గమనిస్తూ ఉండాలి. పొరపాటున కూడా వారిని అంచులు వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎట్టి పరిస్థితుల్లోనూ యాత్రికులంతా పడవలో ఒకే వైపునకు వెళ్లకూడదు.

ప్రతీ బోట్‌కు సంబంధించిన సర్టిఫికెట్లు (ధ్రువపత్రాలు), పర్యాటకుల భద్రతకు ఉపయోగించే పరికరాలు తప్పనిసరిగా ఉండాలని చింతూరు ఐటీడీఏ పీవో నరేంద్ర పడాల్ స్పష్టం చేశారు. పోచవరం పాపికొండల పర్యాటక రేవులో బోట్లను ఆయన తనిఖీలు చేశారు. కొన్ని బోట్ల సర్టిఫికెట్లపై ఉన్న అక్షరాలు సరిగా కనిపించడం లేదని, లైఫ్ జాకెట్ల నాణ్యత బాగాలేదని, వాటిని మార్చాలని ఆదేశించారు.

# బీసీ మహిళకు శ్రీకాకుళం జడ్పీ పీఠం.. కూటమి, వైసీపీ మధ్య తీవ్ర పోటీ..



**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి బీసీ మహిళకు ఖరారైంది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ వీఆర్‌కే తేజ మైలవరపు ఉత్తర్వులు జారీ చేశారు. విడుదలైన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. దీంతో జిల్లా రాజకీయాల్లో జడ్పీ పీఠంపై ఆశలు పెట్టుకున్న నేతల ప్రయత్నాలు ఊపందుకున్నాయి. కూటమిలోని ప్రధాన పార్టీల నేతలు తమకు అనుకూలమైన అభ్యర్థులను బరిలోకి దించేందుకు పావులు కదుపుతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు ఆశించి భంగపడినవారు సైతం ఈసారి జడ్పీ చైర్‌పర్సన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలో వెలమలు, కాళింగులతోపాటు మత్స్యకారులు, యాదవులు, కాపులు, రెడ్డిక సామాజిక వర్గాలకు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఆయా వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వకపోతే రాజకీయంగా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని కూటమి నేతలు భావిస్తున్నారు. ముఖ్యంగా ఇచ్ఛాపురం నుంచి శ్రీకాకుళం వరకు వివిధ సామాజిక వర్గాల నేతలు తమకు స్థానిక సంస్థల్లో అవకాశాలు కల్పించాలని కోరుతున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుంచి వచ్చి కూటమి అభ్యర్థుల విజయానికి సహకరించినవారికీ ఇప్పుడు ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి విజయావకాశాలను మెరుగుపరచాలంటే స్థానిక ఎన్నికల్లో సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల ఎంపికలో సామాజిక వర్గాల ప్రాతినిధ్యంతో పాటు పార్టీ కోసం పనిచేసిన నేతల సేవలను కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవిని దక్కించుకోవాలని జనసేన నేతలు ఆశిస్తున్నారు. పవన్‌కల్యాణ్‌తో సత్సంబంధాలున్న ఓ నాయకుడు తన సతీమణిని ఎన్నికల బరిలోకి దింపాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన కీలక పదవిలో కొనసాగుతుండటంతో పాటు, ఎన్నికలను ఎదుర్కొనేందుకు అవసరమైన ఆర్థిక వనరులు ఉన్నాయన్న ధీమాతో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లాలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోలేక పోవడం ఆయనకు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. మరోవైపు తెలుగుదేశం పార్టీలో కాపు సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది. ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ పీరికట్ల విశ్వప్రసాద్ కుటుంబం నుంచి టీడీపీ తరపున అభ్యర్థిని బరిలోకి దింపే అంశంపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల్లో చివరి వరకు ఎమ్మెల్యే టికెట్ ఆశించి నిరాశకు గురైన కొందరు నేతలు సైతం ఇప్పుడు జడ్పీ చైర్‌పర్సన్ పదవిపై దృష్టి సారించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 2014-2019 మధ్య జరిగిన జడ్పీ ఎన్నికల్లో చౌదరి ధనలక్ష్మి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం వైసీపీ ప్రభుత్వ హయాంలో పిరియా విజయ ఈ పదవిలో కొనసాగారు. తాజాగా మరోసారి మహిళకే జడ్పీ పీఠం దక్కనుండగా, ఈసారి బీసీ మహిళకు రిజర్వు చేశారు. రిజర్వేషన్ ఖరారు కావడంతో ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఇప్పటివరకు పార్టీ కోసం చేసిన సేవలు, నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేలు, మంత్రులు, కూటమి ముఖ్య నేతలకు అందజేస్తున్నారు. తమకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు. ఇప్పటికే శ్రీకాకుళం నగర మేయర్ పదవి కూడా మహిళకు కేటాయించిన నేపథ్యంలో స్థానిక సంస్థల్లో కీలక పదవుల కోసం నేతల మధ్య పోటీ మరింత పెరిగింది. ఏలాగైనా శ్రీకాకుళం జెడ్పీ పీఠాన్ని కైవసం చేసుకోవాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు.

# కేంద్రంపై ఉమ్మడి పోరాటం.. మోడీ, షా చుట్టూ ఉచ్చు బిగిస్తోంది: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని విపక్షాలు స్పష్టం చేశాయి. న్యాయవ్యవస్థ వంటి రాజ్యాంగబద్ధ సంస్థలు ఎలాంటి పాత్ర పోషించినా, పోషించకపోయినా తమ ప్రతిఘటన ఆగదని తేల్చిచెప్పాయి. నిరసనల వేదికగా జంతర్ మంతర్‌కు ఉన్న గుర్తింపును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రకటించాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీతో పాటు ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీ, సీపీఎం, సీపీఐ, తృణమూల్ కాంగ్రెస్, శివసేన (యూబీటీ) సహా 'ఇండియా' కూటమికి చెందిన పలువురు కీలక నేతలు, విద్యార్థి సంఘాల నాయకులు, పౌర సమాజ ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనల అనంతరం, తదుపరి కార్యాచరణపై చర్చించేందుకు రాహుల్ ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, "మాకు సుప్రీంకోర్టు, ప్రధాన న్యాయమూర్తి, న్యాయవ్యవస్థపై అపారమైన గౌరవం ఉంది. వారు తమ బాధ్యతను నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాం. ఏ వ్యవస్థ స్పందించినా, స్పందించకపోయినా మా రాజకీయ, ప్రజా ప్రతిఘటన కొనసాగుతుంది, అంతిమంగా విజయం సాధిస్తుంది" అని అన్నారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసి అంత సులభంగా తప్పించుకోలేరని ఆయన హెచ్చరించారు. ఓట్ల దొంగతనానికి పాల్పడిన వారిపై చర్యలు తప్పవని పునరుద్ఘాటించారు. "ఈ కుట్రకు ప్రధాన రూపశిల్పి మోదీ కాగా, అమలు చేసిన వ్యక్తులు అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్ అని, వారి చుట్టూ ఉచ్చు బిగుస్తోందని వారు గ్రహించాలి. వారందరినీ న్యాయస్థానం ముందు నిలబెడతామని హామీ ఇస్తున్నాం" అని రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిరసన ప్రదేశంగా జంతర్ మంతర్ హోదాను ప్రభుత్వం రద్దు చేయడాన్ని పలువురు నేతలు తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వంలోని భయం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది" అని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ విమర్శించారు. జంతర్ మంతర్‌ను తిరిగి దక్కించుకోవడానికి పోరాడతామని సీపీఐ నేత డి. రాజా ప్రకటించారు. రాబోయే రోజుల్లో 'ఇండియా' కూటమి చేపట్టే ప్రతీ కార్యక్రమంలోనూ జంతర్ మంతర్ వైపు మార్చ్ చేసే ప్రయత్నం ఉంటుందని కూటమి వర్గాలు తెలిపాయి.

## ఆమ్రపాలి క్యాడర్ వివాదం.. హైకోర్టులో తీర్పు రిజర్వ్



**హైదరాబాద్, పతాకం న్యూస్:** సీనియర్ ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలి తన క్యాడర్ కేటాయింపు వివాదంపై దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. దీంతో ఆమె క్యాడర్ కేటాయింపుపై నెలకొన్న ఉత్కంఠ కొనసాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయించింది. అయితే, కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్, ఆమెను ఏపీకి కేటాయిస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయడంతో పాటు, తెలంగాణ క్యాడర్‌కు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే, క్యాట్ వెలువరించిన ఈ తీర్పుపై తెలంగాణ హైకోర్టు గతంలో స్టే విధించింది. దీంతో క్యాట్ ఆదేశాల అమలు నిలిచిపోయింది. హైకోర్టు ఇచ్చిన ఈ స్టే ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమ్రపాలి ఉన్నత న్యాయస్థానంలోనే మరో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. హైకోర్టు వెలువరించే తుది తీర్పుతో ఆమ్రపాలి క్యాడర్ కేటాయింపు వ్యవహారంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఏపీ లిక్కర్ స్కాంలో కీలక పరిణామం.. మాజీ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఈడీ నోటీసులు

**హైదరాబాద్, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో విచారణ మరింత వేగవంతమైంది. ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన కేసులో భాగంగా, హైదరాబాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో రూపొందించిన నూతన మద్యం విధానం, మద్యం బ్రాండ్ల ఆమోదం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రజత్ భార్గవను పలుమార్లు విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే.

## సీజేపీ కి విదేశీ నిధుల ఆరోపణలపై ఆధారాలు చూపండి..

### అమిత్ షాకు అభిజిత్ దీప్కే సవాల్




**నాగ్‌పూర్, పతాకం న్యూస్:** దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనధికారిక ఎమర్జెన్సీ విధిస్తోందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆరోపించారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనకు సంబంధించి తమ పార్టీకి చెందిన ఇద్దరు నాయకులను ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జాతీయ జెండాను ప్రదర్శించినందుకు ఇంత కఠినంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. దేశంలో ఎమర్జెన్సీ విధించాలనుకుంటే అధికారికంగానే ప్రకటించాలని ప్రధాని మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇలాంటి చర్యలతో పిరికిపందల్లా వ్యవహరించవద్దని వ్యాఖ్యానించారు. అలాగే సీజేపీకి విదేశీ నిధులు వస్తున్నాయనే ఆరోపణపై హోంమంత్రి అమిత్‌షా దర్యాప్తు చేయించి, ఆధారాలు చూపించాలని అన్నారు. బుధవారం మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బుధవారం మీడియాతో మాట్లాడుతూ దీప్కే ఈ వ్యాఖ్యలు చేశారు. 'జాతీయ జెండాను ఊపినందుకు ఐదు రోజుల పాటు జైలులో ఉంచడం సరికాదు. 1975లో ఇందిరాగాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ సమయంలోనూ ఇలాంటి పరిస్థితి లేదు. ప్రజల గొంతును నొక్కే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం. దేశంలో ఎమర్జెన్సీ విధించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంటే దాన్ని అధికారికంగా ప్రకటించాలి. ప్రజలను నిర్బంధంలో ఉంచుతూ అనధికారికంగా అత్యవసర పరిస్థితులను అమలు చేయడం పిరికిపంద చర్య. జాతీయ పతాకాన్ని ప్రదర్శించడమే తీవ్రమైన తప్పిదంగా పరిగణిస్తున్నారా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం సహజం. ఇలాంటి చర్యల ద్వారా ప్రజల హక్కులను పరిమితం చేయడం తగదు' అని అభిజీత్ దీప్కే తెలిపారు.

## పండగ వేళ పసిడి ప్రియులకు ఊరట.. తగ్గిన బంగారం ధరలు!

**ముంబై, పతాకం న్యూస్:** పండుగ సీజన్‌లో బంగారం కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులకు ఇది శుభవార్త. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో పసిడి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ విలువ బలపడటంతో బంగారం ధరలపై ఒత్తిడి పెరిగిందని, తత్ఫలితంగానే ఈ ధరల తగ్గుదల నమోదైందని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. పండుగ వేళ ధరలు తగ్గడం సామాన్య వినియోగదారులకు కొంత ఊరటనిచ్చే పరిణామం. బుధవారం ఉదయం వెల్లడైన గణాంకాల ప్రకారం, హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,49,280గా నమోదైంది. అదేవిధంగా, 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,36,840గా ఉండగా, 18 క్యారెట్ల బంగారం ధర రూ.1,11,960 వద్ద కొనసాగుతోంది. మరోవైపు వెండి ధరలో పెద్దగా మార్పులు చోటుచేసుకోలేదు.

## వివేకా హత్య కేసు.. ఈడీ విచారణకు హాజరైన ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి



**హైదరాబాద్, పతాకం న్యూస్:** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ ఆరోపణలపై వైసీపీ ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి ఈరోజు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో ఆయన అధికారుల ఎదుట హాజరయ్యారు. ఈ కేసులో ఆర్థిక లావాదేవీల కోణంలో ఈడీ అధికారులు ఆయన్ను ప్రశ్నిస్తున్నారు. ఈ హత్య వెనుక జరిగిన ఆర్థిక లావాదేవీలపై... ముఖ్యంగా రూ.40 కోట్ల డీల్ జరిగిందన్న ఆరోపణలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమీూా) కింద హత్యకు ముందు, ఆ తర్వాత జరిగిన ఆర్థిక లావాదేవీలను ఈడీ క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్, చార్జిషీట్ల ఆధారంగా ఈడీ ఈ మనీలాండరింగ్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో భాగంగా ఈడీ ఇప్పటికే పలువురు నిందితులను, అప్రూవర్లుగా మారిన వారిని కూడా విచారించింది. 2019 నుంచి జరిగిన బ్యాంకు లావాదేవీలు, నిధుల బదిలీలపై లోతుగా ఆరా తీస్తోంది. గతంలో హైదరాబాద్, కడప జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో ఈడీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు, డిజిటల్ పరికరాలతో పాటు లెక్కల్లో చూపని నగదును స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజా విచారణతో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది.

## దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు.. 7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం

**హైదరాబాద్, పతాకం న్యూస్:** బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 వేల ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీదేవి వెల్లడించారు. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక తేదీల్లో ప్రత్యేక బస్సుల్లో ఛార్జీలను 50 శాతం పెంచుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. అక్టోబరు 16, 17 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, తిరుగు ప్రయాణంలో అక్టోబరు 25, 26 తేదీల్లో ఈ పెరిగిన ఛార్జీలు వర్తిస్తాయి. అయితే, సాధారణ రోజుల్లో నడిచే బస్సుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం అన్ని బస్సుల్లో యథావిధిగా కొనసాగుతుంది. ఈ 7 వేల ప్రత్యేక బస్సుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్‌కు 3,533 బస్సులు కేటాయించారు. హైదరాబాద్ జోన్‌కు 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్‌కు 1,312 బస్సులు నడుస్తాయి.

# పెరుగుతున్న దృష్టి లోపం సమస్య.. జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు..

చాలామంది కళ్లలో ఏదైనా సమస్య వచ్చినప్పుడే వాటి ఆరోగ్యం గురించి ఆలోచిస్తారు. అయితే అప్పటికే కొన్ని వ్యాధుల కారణంగా కోల్పోయిన చూపును తిరిగి పొందడం సాధ్యం కాదు. కళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం అవసరం. దేశంలో 50 ఏళ్లు పైబడిన వారిలో నమోదైన అంధత్వ కేసుల్లో దాదాపు 93 శాతం నివారించగలిగినవేనని గత జాతీయ సర్వే వెల్లడించింది. వీటిలో ప్రతి మూడు కేసుల్లో సుమారు రెండు కంటిశుక్లం కారణంగా ఏర్పడినవే. అంటే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, చికిత్స పొందడం ద్వారా అనేక సందర్భాల్లో చూపు కోల్పోకుండా నివారించవచ్చు. చిన్నతనం నుంచే కళ్ల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ముఖ్యం. ముఖ్యంగా భారతీయ పిల్లల్లో సమీప దృష్టి లోపం పెరుగుతోంది. కంటిగుడ్డు సాధారణం కంటే ఎక్కువగా పొడవుగా పెరగడం వల్ల దూరంలోని వస్తువులు స్పష్టంగా కనిపించవు. ఎక్కువసేపు దగ్గరగా పుస్తకాలు చదవడం, తెరలను చూడడం, బయట వెలుతురులో గడిపే సమయం తగ్గడం వంటి అంశాలు దీనికి కారణమవుతాయి. పిల్లలు రోజుకు సుమారు రెండు గంటలు బయట సహజ వెలుతురులో గడపడం సమీప దృష్టి లోపం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. చదువుతున్నప్పుడు ప్రతి 20 నిమిషాలకు ఒకసారి, సుమారు ఆరు మీటర్ల దూరంలోని వస్తువును 20 సెకన్లపాటు చూడాలి. దీన్నే 20-20-20 నియమం అంటారు. పిల్లలు కళ్లు చికిలించడం, టీవీకి దగ్గరగా కూర్చోవడం, తలను ఒకవైపు వంచి చూడడం వంటి లక్షణాలు చూపిస్తే కంటి పరీక్ష చేయించాలి. పాఠశాలలో చేరే ముందే పిల్లలకు కంటి పరీక్ష చేయించడం మంచిది. చిన్నతనంలో గుర్తిస్తే కొన్ని చూపు సమస్యలకు మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుంది. 20 నుంచి 30 ఏళ్ల వయసులో ఎక్కువసేపు కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు చూడడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. తెరలను చూస్తున్నప్పుడు కనురెప్పలు ఆర్పే వేగం తగ్గి, కళ్లపై ఉండే తేమ పొర త్వరగా ఆరిపోతుంది. దీంతో కళ్లలో మంట, పొడిబారడం, అలసట వంటి సమస్యలు వస్తాయి. కావాలని తరచూ కనురెప్పలు ఆర్పడం, తెరను కంటి స్థాయికంటే కొద్దిగా దిగువన ఉంచడం, మధ్యమధ్యలో విరామం తీసుకోవడం ఉపశమనం కలిగిస్తాయి. నీలి వెలుతురును



అడ్డుకునే కళ్లద్దాలు కంటి ఒత్తిడిని తగ్గించడంలో పెద్దగా ప్రయోజనం చూపుతాయని ఆధారాలు లేవు. దృష్టి లోపం లేదా కళ్లను కేంద్రీకరించడంలో సమస్య ఉన్నవారికి సరైన కళ్లద్దాలు అవసరమవుతాయి. కళ్ల ఎరుపును తాత్కాలికంగా తగ్గించే చుక్కలను తరచూ వాడితే సమస్య మళ్లీ పెరుగుతుంది. కళ్లు పొడిబారడాన్ని తగ్గించేందుకు వైద్యుల సూచనతో సంరక్షక రసాయనాలు లేని కంటి తేమ చుక్కలను వాడవచ్చు. నేత్ర వైద్యుడి సూచన లేకుండా స్టెరాయిడ్ కంటి చుక్కలను వాడకూడదు. వీటిని తప్పుగా ఉపయోగిస్తే కంటిలో ఒత్తిడి పెరిగి గ్లాకోమా లేదా కంటిశుక్లం వచ్చే ప్రమాదం ఉంటుంది. 40 నుంచి 50 ఏళ్ల వయసులో చాలామందికి దగ్గరగా చదవడానికి కళ్లద్దాలు అవసరమవుతాయి. అయితే ఈ వయసులో గ్లాకోమా వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. ప్రారంభ దశలో ఈ వ్యాధి నొప్పి లేకుండా, చూపు మసకబారకుండా ఉంటుంది. మొదట పక్క చూపు దెబ్బతింటుంది. సమస్య గుర్తించే సమయానికి కొంత నష్టం శాశ్వతంగా మారుతుంది. అందువల్ల 40 ఏళ్లు వచ్చిన తర్వాత సమగ్ర కంటి పరీక్ష చేయించుకోవాలి. మధుమేహం, కుటుంబంలో గ్లాకోమా చరిత్ర, తీవ్రమైన సమీప దృష్టి లోపం లేదా దీర్ఘకాలంగా స్టెరాయిడ్లు వాడే అలవాటు ఉంటే ముందుగానే పరీక్షలు అవసరం. కంటిలో ఒత్తిడి కొలవడం మాత్రమే సరిపోదు. కంటి నాడిని పరిశీలించడం, అవసరమైనప్పుడు దృశ్య క్షేత్ర పరీక్షలు చేయడం కూడా ముఖ్యం. మధుమేహం ఉన్నవారు కంటి పరీక్షలను వాయిదా వేయకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల కంటి వెనుక భాగంలోని రెటీనాలోని రక్తనాళాలు దెబ్బతినే పరిస్థితిని డయాబెటిక్ రెటినోపతి అంటారు. చూపు మసకబారే వరకు వేచి ఉండకుండా, టైప్-2 మధుమేహం ఉన్నవారు వ్యాధి నిర్ధారణ జరిగినప్పటి నుంచే ఏటా కంటిలోని రెటీనాను పరీక్షించుకోవాలి. 60 ఏళ్లు దాటినవారిలో కంటిశుక్లం, వయసుతో సంబంధం ఉన్న మాక్యులర్ డీజనరేషన్, గ్లాకోమా వంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. కంటిశుక్లం వల్ల కంటి కటకం మసకబారుతుంది. రాత్రిపూట దీపాల చుట్టూ కాంతి వలయాలు కనిపించడం, రంగులు వెలిసినట్లు అనిపించడం, కళ్లద్దాల పవర్ తరచూ మారడం దీని లక్షణాలుగా ఉంటాయి. అయితే సరైన సమయంలో శస్త్రచికిత్స చేయించుకుంటే చాలామందిలో చూపు మెరుగుపడుతుంది. వయసుతో వచ్చే మాక్యులర్ డీజనరేషన్ వల్ల చదవడానికి, ముఖాలను గుర్తించడానికి ఉపయోగపడే కేంద్ర చూపు దెబ్బతింటుంది. నేరుగా ఉన్న గీతలు వంకరగా కనిపించడం దీని ప్రారంభ హెచ్చరిక. ఒక్కో కన్ను మూసి విడిగా చూసుకుంటూ మార్పులను గమనించుకోవాలి. అయితే ఇంట్లో చేసుకునే పరీక్షలు వైద్య పరీక్షలకు ప్రత్యామ్నాయం కావు. ధూమపానం ఈ వ్యాధికి మార్గగలిగే ముఖ్యమైన ప్రమాద కారకం కాబట్టి దానిని మానేయడం అవసరం. కొన్ని ప్రత్యేక విటమిన్ పదార్థాలు కొందరికి ప్రయోజనం కలిగిస్తాయి. అయితే వాటిని వైద్యుల సూచనతోనే తీసుకోవాలి. 60 ఏళ్లు దాటినవారు, ముఖ్యంగా మధుమేహం లేదా ఇతర కంటి వ్యాధులు ఉన్నవారు, ఏటా నేత్ర వైద్యుడిని సంప్రదించాలి. ఈ పరీక్షల్లో కంటి ఒత్తిడి, కంటి నాడి, కంటి వెనుక భాగంలోని రెటీనా పరిశీలన ఉండాలి. రక్తపోటు, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడంతో పాటు బయటకు వెళ్లినప్పుడు అతినీలలోహిత కిరణాలను అడ్డుకునే కళ్లద్దాలు ధరించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. కళ్ల పొడిబారడం, అలర్జీలు, గాయాలు వంటి సమస్యలు ఏ వయసులోనైనా వచ్చే అవకాశం ఉంది. కళ్లలో ఇసుక ఉన్నట్లు అనిపించడం, మంట వంటి సమస్యలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించాలి. గోరువెచ్చని కాపడం పెట్టడం, కనురెప్పలను మృదువుగా శుభ్రం చేయడం, గదిలో తేమ ఉండేలా చూడడం, తెరలను చూసేటప్పుడు విరామాలు తీసుకోవడం కొంత ఉపశమనం కలిగిస్తుంది. అలర్జీ వల్ల కళ్లలో దురద వచ్చినప్పుడు వాటిని గట్టిగా రుద్దకూడదు. అలా చేయడం వల్ల కార్నియా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. చల్లని కాపడం పెట్టడం, వైద్యులు సూచించిన కంటి చుక్కలు వాడడం మంచిది. క్రీడలు ఆడేటప్పుడు, ఇంట్లో మరమ్మత్తులు చేసేటప్పుడు, బలమైన రసాయనాలను ఉపయోగించేటప్పుడు కళ్లను రక్షించే ప్రత్యేక కళ్లద్దాలు ధరించాలి. ఏదైనా రసాయనం కంటిలో పడితే వెంటనే శుభ్రమైన ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాలపాటు కడిగి, కంటిని రుద్దకుండా అత్యవసర వైద్య సహాయం పొందాలి. కళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమస్య వచ్చే వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదు. డాక్టర్‌ను సంప్రదించి సరైన చికిత్స తీసుకోవాలి.

# ఇరాన్‌పై దాడికి ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు?



**న్యూయార్క్:** అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే కీలక పరిణామం ఒకటి తెరపైకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్య చేపట్టే అంశంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్య గత వారం ఈ కీలక సంభాషణలు జరిగినట్లు పలువురు అధికారులు తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేస్తోంది. ఇజ్రాయెల్ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన కొన్ని భాగాలను పునరుద్ధరించే ప్రయత్నాల్లో ఉందని నెతన్యాహు, ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పికాక్స్ మౌంటెన్' వంటి ప్రదేశాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్యను పునఃప్రారంభించేందుకు నెతన్యాహు తీవ్ర ఆసక్తి చూపారని, దీనిపై ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆయనకు చెప్పినట్లు ఒక అమెరికా అధికారి పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై ఎటువంటి కచ్చితమైన హామీ ఇవ్వలేదని సమాచారం. మొదట ఈ ఆలోచనకు ట్రంప్ సానుకూలంగా ఉన్నప్పటికీ, తన సలహాదారులతో సంప్రదించిన తర్వాత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, సెంట్రల్ కమాండ్ నాయకత్వం సైనిక చర్యకు మొగ్గు చూపగా, ట్రంప్ సలహాదారుల్లో మెజారిటీ సభ్యులు మాత్రం ప్రస్తుతానికి ఆర్థిక ఆంక్షల ఒత్తిడిని కొనసాగించడమే మేలని సూచించినట్లు సమాచారం. అమెరికా మధ్యంతర ఎన్నికలకు ముందు ఇరాన్‌పై దాడి చేయబోమని ట్రంప్ బహిరంగంగా ప్రకటించడానికి ముందే ఈ చర్చలు జరగడం గమనార్హం. ఈ పరిణామం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇజ్రాయెల్‌లో అక్టోబర్ 27న, అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి సమయంలో ఇరాన్‌పై భారీ సైనిక చర్యకు దిగితే, అది రెండు దేశాల ఎన్నికల్లోనూ ప్రధాన ప్రచారాంశంగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాల వైఖరిపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు పెరుగుతున్న ఆదరణ



**చింతపల్లి, పతాకం న్యూస్:** స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలకు ఆదరణ పెరుగుతోంది. ఇక్కడి విద్యార్థులు అగ్రిసెట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు. ఏజీ బీఎస్సీలో ఈ ఏడాది ఆరు సీట్లను విద్యార్థులు సాధించారు. రాష్ట్రంలోనే ఏకైక ప్రభుత్వ ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల కావడంతో ఈ కోర్సును అభ్యసించేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో ఆచార్య ఎన్‌జీరంగా విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు 2011లో అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేశారు. 2016లో ఈ కళాశాలను ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలగా మార్పు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆర్గానిక్ అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల చింతపల్లిలో మాత్రమే ఉన్నది. ఈ కళాశాలలో 25 సీట్లు కేటాయించారు. కళాశాలలో చేరిన విద్యార్థులు రెండేళ్ల డిప్లొమా కోర్సును అభ్యసిస్తున్నారు. పదవ తరగతి అర్హత కలిగిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరు వసతి గృహాలు, క్యాంటీన్ అందుబాటులో ఉన్నాయి. కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతున్నది. కళాశాలలో పాఠ్యాంశాలు బోధించేందుకు ఒక టీచింగ్ అసోసియేట్, ముగ్గురు టీచింగ్ అసిస్టెంట్లు ఉన్నారు. బోధన సిబ్బందితో పాటు శాస్త్రవేత్తలు సైతం అదనపు తరగతులను విద్యార్థులకు బోధిస్తున్నారు. కళాశాల ప్రాంతీయ పరిశోధన స్థానం ఆవరణలో ఉండడంతో శాస్త్రవేత్తలు చేపడుతున్న పరిశోధనలు, ప్రయోగాలను విద్యార్థులు స్వయంగా పరిశీలించి నేర్చుకునే వెసులుబాటు ఉంది. పరిశోధన స్థానంలో అరుదైన పంటలను శాస్త్రవేత్తలు సాగు చేస్తున్నారు. ఈ పంటలను స్వయంగా పరిశీలించి విద్యార్థులు నేర్చుకునే అవకాశం ఉంది. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న వ్యవసాయ పాఠ్యాంశాలను వెనువెంటనే ఫీల్డ్‌లో ప్రాక్టికల్ చేస్తున్నారు. విద్యార్థులు ఉదయం తరగతి గదిలోనూ, మధ్యాహ్నం ఫీల్డ్‌లో వ్యవసాయ విద్యను నేర్చుకుంటున్నారు. మూడో సెమిస్టర్‌లో విద్యార్థులే స్వయంగా శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పంటలను పండించాల్సి వుంది. దీంతో స్థానిక కళాశాలలో అగ్రికల్చర్ డిప్లొమా చేసిన విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు ప్రాక్టికల్ విద్య పూర్తిస్థాయిలో నేర్చుకోగలుగుతున్నారు. కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతి ఏడాది అగ్రిసెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. కళాశాలలో ఐదేళ్లగా రాష్ట్రస్థాయి అగ్రి సెల్‌లో స్థానిక కళాశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ప్రథమ ర్యాంక్ సాధిస్తున్నారు. 2016 నుంచి ప్రతి ఏడాది పదిలోపు ర్యాంకులను కళాశాలకు చెందిన విద్యార్థులు అధికంగా సొంతం చేసుకుంటున్నారు. ప్రతి ఏడాది ఐదు నుంచి ఆరుగురు విద్యార్థులు అగ్రిసెట్ ద్వారా ఏజీ బీఎస్సీ సీట్లు సాధిస్తున్నారు. ఈ ఏడాది ఆరుగురు విద్యార్థులు ఏజీ బీఎస్సీ సీట్లు సాధించారు.




# నాలుగో టీ20లో టీమిండియా విజయం సాధించేనా?



భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్‌లో కీలక మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. ఇప్పటికే 2-1తో ఆధిక్యంలో ఉన్న టీమిండియా మరో విజయం సాధిస్తే చాలు.. సిరీస్‌ను దక్కించుకోవచ్చు. ఈ నేపథ్యంలో నాలుగో టీ20లో శ్రేయాస్ సేన గెలుపే ధ్యేయంగా బరిలోకి దిగనుంది. అటు రెండో మ్యాచ్‌లో గెలిచి పోటీలోకొచ్చిన విండీస్‌కు నేటి పోరు చావో రేవో కానుంది. ఎందుకంటే సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే కరీబియన్లకు గెలుపు తప్పనిసరి. అలా అయితేనే సిరీస్‌ను 2-2తో సమం చేసి చివరి మ్యాచ్‌లో తాడోపేడో తేల్చుకునేందుకువీలుంటుంది. అదీగాకుండా బ్యాటర్లకు అనుకూలించే పిచ్‌పై తమ హిట్టర్లు చెలరేగితే భారత్‌ను అడ్డుకోవడం సాధ్యమేనని విండీస్ భావిస్తోంది. తొలి మ్యాచ్‌లో సునాయాసంగా గెలిచిన భారత్‌కు రాంచీలో మాత్రం చుక్కెదురైంది. 249 పరుగులను సైతం కరీబియన్ల బాదుడుకు కాపాడుకోలేకపోయింది. కానీ ఆ అనూహ్య ఓటమి నుంచి త్వరగానే కోలుకుని మూడో టీ20లో రెండు విభాగాల్లోనూ సత్తా చాటుకుంది. ఐపీఎల్‌లో భారీ స్కోర్లు సాధించే సన్‌రైజర్స్ జట్టు బ్యాటర్లయిన అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లకు ఉప్పల్ గ్రౌండ్ సొంత మైదానమే. దీంతో వీరి నుంచి మరో భారీ ఇన్నింగ్స్‌ను ఆశించవచ్చు. ఇంకో ఓపెనర్ సంజూ శాంసన్ ఆటలో నిలకడ లోపిస్తోంది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ రాణిస్తేనే అతడిపై ఒత్తిడి తగ్గుతుంది. ఇక హైదరాబాదీ తిలక్‌కు సైతం ఈ గ్రౌండ్ కొత్తేం కాదు. ఇండోర్‌లో విఫలమైన కెప్టెన్ శ్రేయాస్ తిరిగి బ్యాట్ ఝుళిపిస్తే భారీ స్కోరు ఖాయమే. బౌలింగ్‌లో పేసర్లు అర్ష్‌దీప్, మయాంక్ కట్టడి చేయగలుగుతున్నారు. స్పిన్నర్లు నమన్, అక్షర్ పరుగులు ఇచ్చినా వికెట్లు తీయడం సానుకూలాంశం. తుది జట్టులో మార్పులు ఉండకపోవచ్చు. కాబట్టి కుల్దీప్ ఈ మ్యాచ్‌కు కూడా దూరంగా ఉండాల్సి రావచ్చు.

సూపర్ ఫామ్‌లో ఉన్న కెప్టెన్ షాయ్ హోప్‌ను ఇండోర్‌లో భారత్ కట్టడి చేయగలిగింది. అయితే హెట్‌మయెర్, కమిల్ ఫామ్‌లోకి రావడం వారికి అనుకూలించే విషయం. రోవ్‌మన్ పోవెల్ సిరీస్‌లో విఫలమవుతూనే ఉన్నాడు. రూథర్‌ఫోర్డ్ ధనాధన్ బ్యాటింగ్ కనబర్చుతుండగా, టెయిలెండర్ షామార్ స్ప్రింగర్ అదిరే ఆటతో ఓటమి అంతరాన్ని గణనీయంగా తగ్గించగలిగాడు. నేటి కీలక పోరులో హిట్టర్లంతా కలిసికట్టుగా చెలరేగితే భారత బౌలర్లకు కష్టాలు తప్పవు. గాయపడిన రొమారియో షెఫర్డ్ ఫిట్‌నట?సపై స్పష్టత లేదు. బౌలింగ్‌లో స్పిన్నర్ రోస్టన్ చేజ్ ప్రధాన ఆయుధంగా మారాడు. అతను ఆరు వికెట్లతో సిరీస్ టాపర్‌గా కొనసాగుతుండడం విశేషం. జోరు మీదున్న భారత బ్యాటర్లను వైవిధ్యమైన బంతులతో కట్టడి చేస్తున్నాడు. రాంచీలో అతడు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివమ్ దూబేలను అవుట్ చేయడంతోనే జట్టు గెలవగలిగింది. మరోసారి జట్టు చేజ్‌పైనే ఆధారపడిందనడంలో సందేహం లేదు.

**భారత్:** అభిషేక్, సంజూ శాంసన్, ఇషాన్, శ్రేయాస్ (కెప్టెన్), తిలక్, నమన్ ధిర్, నితీశ్ కుమార్, అక్షర్, ప్రిన్స్, మయాంక్, అర్ష్‌దీప్.

# ఈ శతాబ్దపు టాప్-10 బౌలర్లు.. బుమ్రాకు మూడో స్థానం



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు అరుదైన గౌరవం దక్కింది. 21వ శతాబ్దంలో అత్యుత్తమ బౌలర్లలో మూడో స్థానంలో నిలిచి, తన సత్తాను మరోసారి ప్రపంచానికి చాటాడు. ఇంగ్లండ్ ప్రస్తుత ఆటగాడు జాస్ బట్లర్, మాజీ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ కలిసి రూపొందించిన టాప్-10 బౌలర్ల జాబితాలో బుమ్రా ఈ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తమ 'ఫర్ ది లవ్ ఆఫ్ క్రికెట్' అనే పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో వారు ఈ జాబితాను విడుదల చేశారు. బట్లర్, బ్రాడ్ జాబితాలో ఆస్ట్రేలియా దివంగత లెగ్ స్పిన్ దిగ్గజం షేన్ వార్న్ అగ్రస్థానంలో నిలవగా, ఇంగ్లండ్ పేస్ గుర్రం జేమ్స్ అండర్సన్ రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. వారి తర్వాత మూడో స్థానంలో బుమ్రాకు చోటివ్వడం విశేషం. ఈ క్రమంలో బుమ్రా.. ఆస్ట్రేలియాకు చెందిన గ్లెన్ మెక్‌గ్రాత్ (4వ స్థానం), శ్రీలంక స్పిన్ మాంత్రికుడు ముత్తయ్య మురళీధరన్ (6వ స్థానం), దక్షిణాఫ్రికా పేస్ తుఫాన్ డేల్ స్టెయిన్ (7వ స్థానం) వంటి దిగ్గజాలను వెనక్కి నెట్టాడు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ప్రస్తుత కెప్టెన్ పాట్ కమిన్స్ ఐదో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాకు చెందిన డేల్ స్టెయిన్, కగిసో రబడ, షాన్ పొలాక్ వరుసగా 7, 8, 9 స్థానాల్లో ఉండగా, ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ పదో స్థానంతో జాబితాను పూర్తి చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 243 మ్యాచ్‌లు ఆడిన బుమ్రా, ఇప్పటివరకు 511 వికెట్లు పడగొట్టాడు. తన అసాధారణ బౌలింగ్ యాక్షన్‌తో స్వదేశీ పిచ్‌లపైనే కాకుండా, ముఖ్యంగా విదేశీ గడ్డపై టెస్టుల్లోనూ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. అయితే, రవిచంద్రన్ అశ్విన్, అనిల్ కుంబ్లే, రవీంద్ర జడేజా, నాథన్ లియాన్ వంటి అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లకు ఈ జాబితాలో చోటు దక్కకపోవడం గమనార్హం. ఏదేమైనా, సమకాలీన క్రికెటర్ల నుంచి ఈ స్థాయిలో ప్రశంసలు అందుకోవడం బుమ్రా కెరీర్‌కు లభించిన ఓ గొప్ప గుర్తింపుగా క్రీడా పండితులు విశ్లేషిస్తున్నారు.




# 'వారణాసి' సినిమా విడుదల కోసం రాజమౌళి హాలీవుడ్ స్థాయి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం వారణాసి. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్ వంటి గ్లోబల్ హిట్ల తర్వాత రాజమౌళి నుంచి వస్తున్న ఈ ప్రాజెక్ట్ మీద అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో కనిపించబోతున్నారు. కె.ఎల్. నారాయణ, ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని దాదాపు రూ.1300 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ సినిమా విడుదల కోసం జక్కన్న హాలీవుడ్ స్థాయి ప్లాన్ వేసినట్లు సమాచారం. మరి రాజమౌళి వేసిన ఆ మాస్టర్ ప్లాన్ ఏంటో తెలుసుకుందాం. దర్శకధీరుడు ఈ చిత్రాన్ని కేవలం భారత్‌కే పరిమితం చేయకుండా, ప్రపంచవ్యాప్తంగా సరికొత్త రికార్డులు సృష్టించేలా భారీ ప్రణాళికలు రచిస్తున్నారు. వచ్చే ఏడాది రాబోతున్న ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఏకంగా 60 వేల నుంచి 65 వేల స్క్రీన్లలో విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర అమెరికా, చైనా మార్కెట్లలో ఒకేసారి భారీ స్థాయిలో సినిమాను రిలీజ్ చేసేందుకు రాజమౌళి అక్కడి ప్రముఖ డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నట్లు బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. హాలీవుడ్ స్టార్ హీరోల సినిమాలకు మాత్రమే సాధ్యమయ్యే ఈ రేంజ్ వైడ్ రిలీజ్ ప్లాన్ చూస్తుంటే.. రాజమౌళి ఆలోచనలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కేవలం స్క్రీన్ల మేనేజ్‌మెంట్‌తో పాటు కలెక్షన్ల విషయంలోనూ జక్కన్న మాస్టర్ ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఒక్క నార్త్ అమెరికా మార్కెట్లోనే కనీసం 50 మిలియన్ డాలర్ల వసూళ్లను సాధించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్ట్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. హాలీవుడ్ స్థాయి సినిమాలకే ఇంత పెద్ద మొత్తంలో వసూళ్లను ఆశించడం సవాలుతో కూడుకున్న అంశం. కానీ, రాజమౌళికి అసాధ్యమైనది అంటూ ఏదీ లేదని ఆయన గత సినిమాలే నిరూపించాయి. తెలుగు సినిమాకు ఆస్కార్ అవార్డు తెచ్చిపెట్టిన ఆయన, ఇప్పుడు 'వారణాసి'తో గ్లోబల్ స్థాయిలో మన సినిమా పేరు మారుమోగిపోయేలా కంకణం కట్టుకున్నారు. 'ఆర్‌ఆర్‌ఆర్'తో గ్లోబల్ ఆడియెన్స్‌ను ఫిదా చేసిన రాజమౌళి, ఈసారితో ఏకంగా వరల్డ్ సినిమా రికార్డులన్నింటినీ తిరగరాయాలని చూస్తున్నారు.

ఇక గ్లోబల్ అడ్వెంచరస్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహేశ్ బాబు లుక్, ఆయన బాడీ లాంగ్వేజ్ సరికొత్తగా ఉండబోతున్నాయని సమాచారం. మహేశ్ బాబు క్రేజ్, రాజమౌళి టేకింగ్ మ్యాజిక్ తోడైతే అంతర్జాతీయ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సునామీ సృష్టిస్తుందో ఊహించడం కూడా కష్టమేనని అభిమానులు ధీమాగా ఉన్నారు. మరి రాజమౌళి వేస్తున్న ఈ గ్లోబల్ వ్యూహాలు ఏ మేరకు ఫలిస్తాయి? 'వారణాసి' సినిమా ప్రపంచ సినిమా చరిత్రలో ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుంది? ఇవన్నీ తెలియాలంటే సినిమా విడుదల వరకు వెయిట్ చేయాల్సిందే.

# 'కరికాల'లో హీరోయిన్‌గా సాక్షి మడోల్కర్

'బబుల్ గమ్' చిత్రంతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సాక్షి మడోల్కర్... ఆ సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోయినా... అవకాశాలను మాత్రం పొందుతోంది. ప్రస్తుతం శ్రీవిష్ణు 'ఫ్యామిలీ ప్యాక్'లో నటిస్తున్న సాక్షి మడోల్కర్ తాజాగా మరో ప్రాజెక్ట్ ను తన కిట్‌లో వేసుకుంది. సందీప్ కిషన్ హీరోగా 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని రూపొందిస్తున్న 'కరికాల' సినిమాలో ఈమె హీరోయిన్‌గా చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలో మరో హీరోయిన్‌గా కేథరిన్ థ్రెసా పేరును ప్రకటించారు. ఈ సినిమాను మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా రూపుదిద్దుకుంటున్న ఈ సినిమా మొదటి చాప్టర్ 2027 జూలై 2న , రెండో చాప్టర్ 2027 అక్టోబర్ 28న విడుదల కాబోతోన్నట్టుగా మేకర్స్ ప్రకటించారు. వరల్డ్ క్లాస్ టెక్నాలజీ, అత్యాధునిక విజువల్ ఎఫెక్ట్స్, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, అత్యద్భుతమైన కథనంతో 'కరికాల' పాన్ ఇండియన్ సినిమాగా రాబోతోందని మేకర్స్ తెలిపారు. భారతీయ ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సోషియో-ఫాంటసీ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా 'కరికాల' టీం పని చేస్తోందని అన్నారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు. ఈ నెల 15న ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు జరగబోతున్నాయి.








# 16న థియేటర్స్‌లోకి రానున్న 'క్రేజీ కల్యాణం'



నరేశ్, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ ఉద్దెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'. భద్రప్ప గాజుల దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని యారో సినిమాస్ పతాకంపై బూసం జగన్ మోహన్ రెడ్డి నిర్మించారు. దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 16న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో నరేశ్ చిత్ర విశేషాలను పంచుకున్నారు. ఈ సినిమాలో దాదాపు ఆరు నిమిషాల పాటు సాగే ఒక సింగిల్ టేక్ సన్నివేశం ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని నరేశ్ తెలిపారు. "350 మంది ఉన్న ఒక పెద్ద సెట్‌లో ఈ సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఇందులో నేను తొమ్మిది మంది విభిన్న పాత్రలతో మాట్లాడుతూ నవరసాలను పండించాను. ఇలాంటి సన్నివేశానికి ఎలాంటి రిఫరెన్స్ లేకపోవడంతో మొదట కొంచెం కంగారుపడ్డాను. కానీ, దర్శకుడు భద్రప్ప నాలో ధైర్యం నింపి, 'మీరే దీనికి రిఫరెన్స్ అవుతారు' అని ప్రోత్సహించారు. కొన్ని రిహార్సల్స్ తర్వాత ఒకే టేక్‌లో ఆ సన్నివేశాన్ని పూర్తి చేశాను" అని వివరించారు. ఆ సీన్ పూర్తయ్యాక కలిగిన భావోద్వేగంతో కొన్ని నిమిషాల పాటు కన్నీళ్లు ఆపుకోలేకపోయానని ఆయన వెల్లడించారు. 'క్రేజీ కల్యాణం' ఒక మధ్యతరగతి గ్రామీణ కుటుంబంలో తల్లిదండ్రులు, పిల్లల మధ్య ఉండే మానసిక సంఘర్షణల నేపథ్యంలో సాగే వినోదాత్మక చిత్రమని నరేష్ పేర్కొన్నారు. సినిమాలో తాను, తరుణ్ భాస్కర్, అనుపమ, అఖిల్ పోషించిన నాలుగు పాత్రలు కథకు నాలుగు స్తంభాల్లా నిలుస్తాయని అన్నారు. తన 'నవరసరాయ' బిరుదును తొలిసారి ఈ సినిమా టైటిల్స్‌లో వాడుతున్నామని, ఈ చిత్రం ఆ బిరుదుకు సరైన అర్థం చెబుతుందని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడికి తెలంగాణ యాసపై ఉన్న పట్టు, నిర్మాత రాజీపడని తత్వం సినిమా విజయంలో కీలక పాత్ర పోషిస్తాయని నరేశ్ అన్నారు.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**